తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం






సంపుటి :02, సంచిక : 306 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం ఫిబ్రవరి 13, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు
# మోడీ నివాళి

● మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికా రిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు వివరాలు 2లో



● న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
● రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు
● అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష
● మిగిలిన వారి కోసం మరోమారు కులగణన

## స్థానిక ఎన్నికలు
# మరింత ఆలస్యం

**హైదరాబాద్,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** తెలంగాణ లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వివరాలు 2లో

## సోమరులను తయారు చేస్తున్న
# ఉచిత పథకాలు

● కష్టపడకుండానే డబ్బులు వస్తే..పనిచేస్తారా
● రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ..



వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా వివరాలు 2లో

## కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్ట్



## నోటాను కల్పిత అభ్యర్థిగా
# ప్రతిపాదించిన ఇసి

☛ తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
☛ ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి
☛ రాజకీయ పార్టీలతో భేటీఓ కుదరని ఏకాభిప్రాయం




## ఆందోళన బాటలో
# ఆటో డ్రైవర్లు

☛ ఇచ్చిన హామీల అమలుకు డిమాండ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** ఆటో డ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ ఆటో డ్రైవర్స్ ఐకాస ఆందోళనకు సిద్ధమవుతోంది. ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల కార్యక్రమాలతో పాటు 24న అన్ని రాజకీయ పార్టీలతో రాష్ట్ర స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తామని ఐకాస కన్వీనర్ వెంకటేశం తెలిపారు. ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వివరాలు 2లో

## శాస్త్రీయంగానే
# తెలంగాణ కులగణన

☛ సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం
☛ 16నుంచి 28 వరకు ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి
☛ 42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం
☛ చట్టబద్దత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం
☛ మీడియాకు వివరించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, 12(తెలుగు వెలుగు):** తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బ ందికి వివరాలు అందజేయాలని సూచి ంచారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరా రు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లా డుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో వివరాలు 2లో



## ఇంత వరకు హోంగార్డులకు జీతాలు
# ఇవ్వకపోడం సిగ్గుచేటు

**హైదరాబాద్,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** చిన్నజీతాలతో జీవితాలు నెట్టుకొచ్చే వారికి 12 రోజులు గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హోంగార్డులకు 12 రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, వివరాలు 2లో

## సేవాలాల్ జయంతి ఉత్సవాలకు
# సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** ఈ నెల 15 న మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించనున్నారు. ఏటా ప్రభుత్వం అధికారికంగా దీనిని నిర్వహిస్తోంది. ఉత్సవాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్క, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు కలిశారు. ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.



## జీహెచ్ఎంసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించింది : కోదండరామ్



## ప్రారంభమైన
# మినీ మేడారం

☛ తరలివస్తున్న వేలాదిమంది భక్తులు
☛ తగిన ఏర్పాటు చేసిన అధికారులు



**హైదరాబాద్, 12(తెలుగు వెలుగు):** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వివరాలు 2లో

## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు‘ అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

## ఆందోళన బాటలో ఆటో డ్రైవర్లు

(మొదటి పేజీ తరువాయి)

విస్మరించిందన్నారు. సమస్యలపై సమ్మెకు పిలుపునిస్తే.. ఇంటికి పిలిపించి చర్చించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాలుగు నెలలు గడుస్తున్నా పట్టించుకోక పోవడం దారుణ మన్నారు. ఆటో కార్మికులకు నెలకు రూ.12వేలు ఇస్తామని ఇప్పటికీ ఆ పథకం అమలు చేయలేదన్నారు. మరో వైపు మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారన్నారు. బడ్జెట్ సమయంలో ఆటో కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.10వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థలకు రేవంత్ కసరత్తు

### - సీనియర్లకు ప్రాధాన్యం... వీహెచ్‌కు కీలక పదవి..?

**హైదరాబాద్,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న సీనియర్లకు గౌరవం ఇస్తూనే తగిన పదవులు కట్టబెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. అందున స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సమీపిస్తున్నందున సీనియర్లతో కలిసి ప్రయాణం చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకే మంత్రివర్గ విస్తరణ.. నామినేటెడ్ పోస్టుల పైన కాంగ్రెస్ అధి నాయకత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఈ నెలాఖరులో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత పైన రాహుల్ గాంధీ ఇప్పటికే సీఎం రేవంత్‌కు స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వీహెచ్ కు కీలక పదవి ప్రకటనకు ముఖ్యమంత్రి సిద్ధం అవుతున్నట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయింది. పార్టీ సీనియర్లు ఇంకా కొందరికి ప్రాధాన్యత దక్కటం లేదు. ఈ అంశం పైన ఢిల్లీకి లేఖలు వెళ్లాయి. దీంతో, రాహుల్‌గాంధీ పార్టీ సీనియర్లకు తగిన గుర్తింపు ఇవ్వాలని రేవంత్ కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వారికి పదవుల పైన రేవంత్ కసరత్తు చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ కు కీలక పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. వీహెచ్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాజ్యసభ సీటు ఆశించారు. అవకాశం వస్తే ఖమ్మం నుంచి పార్లమెంట్ కు పోటీ చేయాలని భావించారు. కానీ, సామాజిక - క్షేత్ర స్థాయి పరిస్థితుల్లో ఆయనకు అవకాశం దక్కలేదు. ఇప్పుడు వీహెచ్ కు కొత్త పదవి పైన కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవి వీహెచ్ కు ఇవ్వటం పైన ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. రెండు నెలల్లో ఖాళీ కానున్న ఎమ్మెల్యే కోటా నుంచి వీహెచ్ ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయనున్నారు. గతంలోనే వీహెచ్ కు బీసీ కమిషన్ ఛైర్మన్ గా నియమించాలని రేవంత్ భావించారు. అందుకు వీహెచ్ అంగీకరించలేదు. దీంతో, నిరంజన్ కు ఆ పదవి ఖాయమైంది. ఇప్పుడు అసెంబ్లీ స్పీకర్ గా ఎస్సీ వర్గానికి చెందిన ప్రసాద్ కుమార్ ఉన్నారు. మండలి ఛైర్మన్ గా వీహెచ్ కు ఇవ్వాలనేది తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం పైన ఢిల్లీ స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవితో పాటుగా వీహెచ్‌కు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ ఛైర్మన్ గా నియమించే అంశం పైన చర్చ జరుగుతోంది. తెలంగాణలో కుల గణన తరువాత కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయాల పైన కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా పార్టీకి తొలి నుంచి అంకిత భావంతో పని చేస్తున్న బీసీ నేతలకు పదవులు ఇవ్వాలని తాజాగా ఢిల్లీ లో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీహెచ్ తో పాటుగా పార్టీలో పలు కీలక పదవుల ను బీసీ నేతలకు ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. పీసీసీ చీఫ్ పదవి సైతం బీసీ వర్గానికి కేటాయించిన అధినాయకత్వం.. త్వరలోనే కీలక నిర్ణయాలు ప్రకటించేందుకు సిద్ధం అవుతోంది.

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది.ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

## నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

- తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి
- రాజకీయ పార్టీలతో భేటీఓ కుదరని ఏకాభిప్రాయం




**హైదరాబాద్,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతిం చింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించోద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీ ల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , ‘కల్పిత ఎన్నికల అభ్యర్థి‘ అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబడుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు? తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది. ఈ ప్రతిపాదనలు పై రాజకీయ పార్టీ లు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని వ్యతిరేకించింది? నోటా ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని అంటే అటు ప్రభుత్వా నికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందనీ ఆ పార్టీ పేర్కొంది. సుప్రీంకోర్టు లో కేసు ఉందని మా అబి ప్రాయం ఇప్పుడే చెప్పలేమని బీజేపీ అంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు ఈ విషయంపై నిర్ణ యం తీసు కునే అవకాశం లేదనీ పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం తీసుకో వాల్సింది ప్రభు త్వం అని స్పష్టం చేసింది. నోటా తో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పింది. నోట ఉండా లని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తె రీ ఎలక్షన్ కరెక్ట్ కాదనీ సిపిఎం చెప్పి ంది?.తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టిటీడీపీ చెప్పగా సింగల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలన్న జనసేన పార్టీ.. చెప్పింది. రాష్ట్రంలో సర్పంచ్ పదవుల వేలంను అరికట్టడానికి కల్పి త అభ్యర్థి నిర్ణయం అని రాష్ట్ర ఎన్నికల సంఘం అంటుంది. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు కల్పిత అభ్యర్థి విధానంను అవలంభిస్తున్నాయని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ ల ముందు పెట్టింది.

## ప్రారంభమైన మినీ మేడారం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. బుధవారం మండమెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంభించారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శుక్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వహిస్తారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. మినీ జాతర కోసం ప్రభుత్వం రూ.5.30 కోట్లు కేటాయించింది. నాలుగు రోజుల పాటు జరగనున్న జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులతో పాటు పలు శాఖల అధికారులు, వెయ్యి మందికి పైగా సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.

## జీహెచ్ఎంసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించింది : కోదండరామ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** జీహెచ్ఎంసీ కార్మికులు చేస్తున్న సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ జనసమితి మద్దతు ఇచ్చిన ఐఎన్‌టీయూసీ అనుబంధ మునిసిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో జరిగిన జీహెచ్ఎంసీ ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్, సత్యజిత్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అదిల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఏవీఎస్ గాంధీ, అదనపు ప్రధాన కార్యదర్శి శివకుమార్, టీజేఏసీ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లా డుతూ ఐఎన్‌టీయూసీ, జీహెచ్ఎంసీ కార్మిక యూనియన్ నాయకులతో కలిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. ఈ సందర్భంగా హయత్‌నగర్, ఎల్‌బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్లకు చెందిన పలువురు ఉద్యోగులు, కార్మికులు సంజీవరెడ్డి సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జోనల్ ప్రెసిడెంట్ శివకుమార్, కార్యదర్శి శరణ్‌జిత్‌సింగ్, నాయకులు శివరాజ్, మహేష్, నరసింహ, యాదగిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు

- చికెన్ తక్కువగా తినాలని సూచనలు
- ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుందటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెలంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతించాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తుందని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడించారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో చికెన్ తినకూడదని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఆ ప్రచారాన్ని నమ్మవద్దని వెల్లడించారు.వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతి పైన రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించామని, అవి ఇతర కారణాలతో మృతి చెందినట్లు తేలిందని ఆయన అన్నారు బర్డ్ ఫ్లూ పై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.

## శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

(మొదటి పేజీ తరువాయి)

బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం‘ అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్ని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.’ అని భట్టి అన్నారు.

## ఇంత వరకు హెూంగార్డులకు జీతాలు ఇవ్వకపోడం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు. హెూంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 13 ఫిబ్రవరి 2025





## కూకట్పల్లి సీఐ రాజేష్‌ను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న రాజేష్ను మూసాపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎస్ఐలు రామకృష్ణ నాగేశ్వరరావు లను చాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చున్నుపాషా, నరసింహ రవి, ముక్తార్, ఫెరోజ్, దేవేందర్, టింకు తదితరులు పాల్గొన్నారు.

## దోమల బెడద నివారణకు పిచికారీ



**తెలుగు – వెలుగు, తూగో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ప్రజలు దోమపోటుకు గురికాకుండా కరకుదురు గ్రామంలోని అన్ని డ్రైనేజీల్లో ఒకేసారి దోమల నివారణ మందు పిచికారి చేయించడం జరిగిందని ఇవోఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి తెలిపారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి ప్రసన్నాంజనేయులు, పంచాయతీ విస్తరణాధికారి ఎంఎస్ఎన్ రెడ్డి ఆదేశాల మేరకు దోమల నివారణ చర్యలు చేపట్టారు.ద

## బర్డ్ ఫ్లూ వ్యాప్తి తో మాంసం, గుడ్లకు కొద్ది కాలం దూరంగా ఉండాలి: ఇవోపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలంలో ఇఓపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి ప్రతిరోజు ఉదయం 6 గంటలకే రోజుకొక గ్రామంలో పర్యటించి శారటేషన్ పై ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. డ్రైనేజీల్లో ఉన్న చెత్తాచెదారం ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా పారిశుద్ధ్య కార్మికులకు సూచించి చర్యలు అదేవిధంగా ప్రజలు కూడా ప్లాస్టిక్ కవర్లు వంటివి డ్రైనేజీలో వేయరాదని దానివలన చెత్త పేరుకుపోయి దోమలు పెరగడంతో పాటు అనేక వ్యాధులు అవకాశం ఉందంటూ ప్రజలకు ఎంఎస్ఎన్ రెడ్డి అవగాహన కల్పిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈఓపిఆర్డి ఎం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతున్న కారణంగా ప్రజలు కొద్ది కాలం పాటు మాంసం, కోడిగుడ్లు తినరాదని ఎంఎస్ఎన్ సూచించారు. మాంసాహార దుకాణదారులు కూడా కొద్ది కాలం పాటు మాంసం కోడిగుడ్లు అమ్మ కూడదని ఇఓపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి హెచ్చరించారు.

## పట్టభద్రుల ఓటర్లతో ఎమ్మెల్యే సమావేశం

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం గొల్లల మామిడాడ సచివాలయం, జడ్పీ హైస్కూల్లో పట్టభద్రుల ఓటర్లతో సమావేశమై ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ("1") ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మోకా ఆనంద సాగర్ కోరారు.బుధవారం గొల్లల మామిడాడలో గ్రాడ్యుయేట్ ఓటర్లతో సమావేశమైన ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత ఏడు నెలలుగా చేసిన అభివృద్ధి, రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధిని వివరించి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రానున్న లోకల్ బాడీ, యంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల దృష్ట్యా అధికారులందరు అప్రమత్తంగా వుండాలి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన ట్రబుల్ మాంగర్స్ ను సత్‌ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేయాలి.ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఎన్నికల వేళ గ్రామ పరిస్థితులను తెలుసుకోవాలి.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేల ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకోవాలి.అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. జిల్లా పోలీసు కార్యాలయాంలో ఏర్పాటు చేసిన లోకల్ బాడీ, యం.పి.టి.సి. మరియు జెడ్.పి.టి.సి. ఎలెక్షన్స్ రివ్యూ సందు జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేల యస్.హెచ్.ఓ.లు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకోవాలి. ప్రతి గ్రామాన్ని ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని సత్‌ ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండవలసిన కనీస వసతులను చూసుకోవాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా డబ్బు, మద్యం, క్రికెట్ కిట్ల పంపిణీ మరేయితరములు అక్రమ రవాణా చేయకుండా జిల్లా వ్యాప్తంగా, సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు. ప్రజలెవరైనా ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాక్యలు చేయరాదని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించి, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులపై, వాట్సప్ గ్రూప్ లలో ఫార్వర్డ్ మెసేజ్ పెట్టిన గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది జిల్లా ప్రజలతో సత్‌ సంబంధాలు కలిగి, ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సమాచారాన్ని సేకరించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి కృషి చేయాలని అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24X7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని సూచిస్తూ.. జిల్లా కేంద్రం నుండి ఎలాంటి సమాచారిని అడిగిన త్వరితగతిన స్పందించాలని అన్నారు.

## భరత్ నగర్ శ్రీ హరి హర క్షేత్ర ఆలయంలో ఘనంగా శివ మహా పడిపూజ....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పరమేశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని వారందరికీ పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతులు ఆంజనేయ చారి, స్థానిక నాయకులు వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి, రమేష్, వికె రావు, నాగరాజు, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధార్థ కళాశాల వార్షికోత్సవ వేడుకలు...

- అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలి...
- సిద్దార్థ కళాశాల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి తాము అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని సిద్ధార్థ కళాశాల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు సూచించారు. కూకట్పల్లిలోని సిద్దార్థ పీజీ, డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం పాపారాయుడు నగర్ లోని అశోక గార్డెన్స్ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని వారు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు తీవ్రంగా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషియల్ కోర్టు రిజిస్ట్రార్ తిరుమలరావు, కళాశాల వైస్ ప్రెసిడెంట్ మధు శోధన రావు, డైరెక్టర్ ఆనంద్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ పద్మప్రియ, ఎన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటలు అలరించాయి.





## రామరాజ్యం ముసుగులో చిల్కూర్ ప్రధాన అర్చకుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం...

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లో నిందితులను కఠినంగా శిక్షించాలి
- సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ లో ప్రధాన అర్చకుడి పై జరిగిన దాడిని ఖండిస్తూ సిపిఎం పార్టీ వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందని, రామరాజ్య ముసుగులో రౌడీ మూకల దాడిని సిపిఎం పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ గారు ఎంతో కృషి చేశారు రంగరాజన్ గారు లౌకికవాది, ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు ముఖ్యంగా రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలలలోనే కఠిన చర్యలు తీసుకోవాలని పూజారులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మతోన్మాదం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . చిలుకూరు టెంపుల్ కు ఒక ప్రత్యేకత ఉందని అక్కడ మతసామరస్యం కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రంగరాజన్ ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు లౌకిక శక్తులు ముందుకు రావాలని అన్నారు. భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి దాడిలో చేస్తే భయపడే విధంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల...



**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజార్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులలో భాగంగా స్లాబ్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పూజలందుకుంటున్న పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. కాలనీ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, యాదగిరి, అగ్రవాసు, సంగమేష్, ముజీబ్, మహేష్, బషీర్, మజర్, వెంకటకృష్ణ, కె.నాగయ్య గౌడ్, అంజనేయాచారి, శివచారి, ఆంజనేయులు, నారాయణ, ప్రవీణ్, గోపి, వెంకట్, రాము, తెనాలి పంతులు, నాగన్న, కృష్ణ, పి.రాము, సౌందర్య, శిరీష సత్తూర్, యోగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో డిజిటల్ బోర్డును తప్పక వినియోగించాలి: డిఇఓ విజయకుమారి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పాఠశాలలో ఐఎఫ్పీలను సమర్థవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈవో విజయ్ కుమారి సూచించారు. బాలానగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐఎఫ్పి ట్రైనింగ్ కి మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో ఐఎఫ్పీ లను సమర్థవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో డిజిటల్ బోర్డు వినియోగం పట్ల తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని తరగతి గదిలో ప్రతి రోజూ లాగిన్ అయి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో శతాబ్ది ఉత్సవాలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అటవి శాఖ రాజంపేట కార్యాలయం లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆడపిల్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ లో అధికారులు ఆడపిల్లలను చదివించాలి, రక్షించాలి, ఎదగనివ్వాలి,బ్రతికనివ్వాలి కార్యాలయం లో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ సి శ్రీధర్ రావు గారు మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించాలి వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందెల ప్రోత్సహించాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో చంద్రకళ,జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి,అటవి శాఖ అధికారులు మరియు విమల ,విశాల,తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం





## అంగరంగ వైభవంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్. ఫిబ్రవరి 12:** రాయికల్. మండలంలోని ఇటిక్యాల గ్రామ శివారు ప్రాంతంలో గుట్టపై వెలసిన గుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం మాఘ పౌర్ణమి బుధవారం రోజున పండితులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు... దాతల సహాయంతో భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.. ఇటిక్యాల, రేగుంట, రామారావు పల్లె, సాతారం వివిధ గ్రామాల నుండి భక్తులు హాజరైనారు... ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఖయ్యూం, గ్రామ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు





**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 12:** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ శివారు ప్రాంతంలో గుట్టపై వెలసిన గుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం మాఘ పౌర్ణమి బుధవారం రోజున పండితులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు... దాతల సహాయంతో భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.. ఇటిక్యాల, రేగుంట, రామారావు పల్లె, సాతారం వివిధ గ్రామాల నుండి భక్తులు హాజరైనారు... ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఖయ్యూం, గ్రామ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో ఎక్సైజ్ శాఖ ఆకస్మిక తనిఖీలు

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 12:** రాయికల్ పట్టణంలో బుధవారం రోజు ఎక్సైజ్ శాఖ అధికారులు రెగ్యులర్ చెకప్‌లో భాగంగా పలు బార్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమతులు, నిబంధనల అమలు, అలాగే అక్రమంగా మద్యం నిల్వలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు.అధికారులు ఎలాంటి మినహాయింపులకు తావు లేకుండా తనిఖీలు కొనసాగించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికార ప్రతినిధులు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని వారు తెలిపారు.



# సిద్ధలూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తంగి శ్రీనివాస్ గౌడ్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 తెలుగు వెలుగు :** వికారాబాద్ మండలం సిద్ధలూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో సిద్ధలూరు గ్రామంలోని ప్రైమరీ స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కింద టాయిలెట్స్ బాత్రూమ్స్ ఫ్లోరింగ్ ఎలక్ట్రికల్స్ తాగునీరు 7 లక్షల నిధులతో అభివృద్ధి చేయడం జరిగింది. అదేవిధంగా హైస్కూల్ లో టాయిలెట్స్ బాత్రూమ్స్ తాగునీరు మూడు లక్షల నిధులతో సమకూర్చడం జరిగింది . గ్రామపంచాయతీ ఆఫీస్ నందు తాగునీరు బిల్డింగ్ పెయింటింగ్స్ ఫర్నిచర్ అందంగా రెన్యూవేషన్ 3లక్షల నిధులతో అభివృద్ధి చేయడం జరిగింది. కాంగ్రెస్ పాలనలో 35 లక్షల సిసి రోడ్డు అంగన్వాడీ ఇన్ కంప్లీట్ బిల్డింగ్ 5 లక్షలతో సైడ్ డ్రయిన్ హంద్రెడ్రైన్ లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో చేయడం జరిగింది.ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఎస్సీ కాలనీలో 13 లక్షలు సీసీ రోడ్లు వర్క్ ప్రారంభించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందిగా ఉన్న రాష్ట్రమంతా రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వడం జరుగుతుంది. సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో ఎంతోమందికి ఆసరాగా నిలిచింది కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ అందించడం జరుగుతుంది.రాబోయే స్థానిక సంస్థల్లో జడ్పిటిసి,ఎంపిటిసి సర్పంచులను ఆదరించి కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి సాధించగలమని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లింగారెడ్డి, మాజీ సర్పంచులు, మల్లేశం,అంజయ్య, ప్రభాకర్, శివరాములు, యాదయ్య, జహంగీర్, పరమేష్, నమ్ము, రమేష్, మాణిక్యం, కుమార్,పరమేశ్వర్, యాదయ్య,రాజు, పరమేష్, శేఖర్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మారెడ్డి ప్రేమ కుమార్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తెల్ల హరికృష్ణ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి రాంకీ విల్లా లో గల కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పుట్టినరోజు వేడుకల ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ వారిని మరియాదపరంగా కలిసి షాలోతో సత్కరించి, పూల మాలలు వేసి, పూల బొకేను ఇచ్చి, ధ్వని న్యూస్ పేపర్ క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు వారితోపాటు తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, కూకట్ పల్లి జనసేన పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ పాల్గొన్నారు, ప్రేమ కుమార్ తనను ఫోను ద్వారా, ప్రత్యక్షంగా, పరోక్షకంగా, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ సదస్సుకు ఉపాధ్యాయుడు ఎంపిక



**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 12:** ఫిబ్రవరి 28 జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సైన్స్ సదస్సుకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు. "మన చుట్టూ ఉన్న ప్రపంచం లో విజ్ఞాన శాస్త్రం" అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశోధన పత్రాలు ఆహ్వానించగా జగిత్యాల జిల్లా నుండి అభయ్ రాజ్ రూపొందించిన పరిశోధన పత్రం ఎంపిక కాగా, ఈ నెల 28న రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధన సంస్థ నందు తాను రూపొందించిన "ప్రయోగశాలగా వంటశాల" పరిశోధన పత్రం ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము , మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పీఆర్ టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, తదితరులు అభినందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఈ సందర్భంగా గన్నేరువరం మండలకేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షనల్ హాల్లో పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మోసపూరితమైన వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ ఏ ఒక్క హామీల అమలులో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.గుండ్లపల్లి నుంచి పుత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ఇంకెప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలను పరిగణనకు తీసుకొని టికెట్ల కేటాయింపులు ప్రాధాన్యతను కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్ని స్థానాల్లో గెలిపే లక్ష్యంగా అందరి సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ రావు,గన్నేరువరం మాజీ జెడ్పిటిసి మడుగుల రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూసుంబ నవీన,బీఆర్ఎస్ నాయకులు న్యాత సుధాకర్,మీసాల ప్రభాకర్, బోయిని కుమార్, బోయిని అంజయ్య, పత్తి అంజి, మహంకాళి ప్రభాకర్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతి ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తగా ఉండాలి

- సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** సంగారెడ్డి జిల్లా లో జరగబోయే పంచాయతి ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రమేష్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మట్లాడుతూ,జిల్లాలో ఉన్న ప్రతీ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ హెచ్ ఓ లు చర్యలు దాని యొక్క ప్రణాలికలు తయారు చేసుకోవాలి. చిన్న, పెద్ద గ్రామ పంచాయితీలు ప్రత్యేకంగా సందర్శించి పరిస్థితులను గమనించాలని సూచించారు. గత ఎన్నికల్లో అల్లర్లు శృష్టించినవారిని,అనుమానంగా ఉన్నవారిని సత్ ప్రవర్తన కింద బైండోవర్ చేయాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి కనీస వసతులు కల్పించడంలో ప్లాన్ చేసుకోవాలన్నారు. పంచాయతీల్లో చట్ట విరుద్ధంగా మద్యం, డబ్బు, క్రికెట్ కిట్లు, డ్రగ్స్, మరే ఇతర చట్ట విరుద్ధమైన పనులు జరుగకుండా చూసుకోవాలి.అక్రమ రవాణాలు జరగకుండా జిల్లా బోర్డర్ లో, అంతర్గత చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల మీద, వారి వ్యక్తిగత విషయాలపై కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే, పోస్టులు పెట్టిన వారిపైనా, గ్రూప్ అడ్మిన్లపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైన ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కారణంగా శాంతి భద్రతలకు విఘాథం కలిగిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ సిబ్బంది,అధికారులు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.24 గంటలు హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉంటూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి జిల్లా కేంద్రం నుంచి ఎలాంటి సమాచారం అడిగినా వెంటనే స్పందించి తెలియచేయాలని చెప్పారు.

## చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పైన దాడిని ఖండించిన రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** ఈరోజు చిలుకూరు బాలాజీ దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ గారిని తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ గారి ఆధ్వర్యంలో తెలంగాణలోని ధూప దీప నైవేద్య అన్ని జిల్లాల,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్చకులు ఈరోజు రంగరాజన్ గారిని కలిసి జరిగిన విషయంపై ఖండించారు. ఇది యావత్ హిందూ దేవాలయాల్లో పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకుల పట్ల జరిగినటువంటి దాడిగా భావించి తక్షణమే దుండగులను శిక్షించి బాధితులకు తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది.. భవిష్యత్తులో ఇలాంటివి పునావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది లేకుంటే భవిష్యత్తులో ఆలయాల్లో పూజా కార్యక్రమం నిర్వహించడానికి అర్చకుడు ముందుకు వచ్చే అవకాశాలు లేకుండా పోతాయి అని హిందూ ధర్మ పరిరక్షణలో ముందుండి నడిపించేది ఆలయ అర్చకుడు మాత్రమే కావున దేవాలయ మనుగడకు హిందూ ధర్మం మనుగడకు తక్షణమే ఇలాంటివి పురావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి అర్చకులకు ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని హైందవ ధర్మాన్ని కాపాడాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి, అన్నవర్జుల ప్రసాద్ శర్మ, భార్గవాచార్యులు, జయతీర్థ చార్యులు,లక్ష్మీకాంతాచార్యులు వేగ్గళం సంతోష్ శాస్త్రి, పాడిమెట్ల శివ ప్రసాద్, కూర్మచలం శ్రీనివాస్, గాజుల మొండయ్య, జంగం మహేష్, రవికుమార్,పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళ, సైన్స్ ఎగ్జిబిషన్ ను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కస్తూరిబా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులు తయారుచేసిన వివిధ కళాకృతులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎంతో కళా నైపుణ్యం బాగుందని, దాన్ని వెలికి తీయాలని అన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు. ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 13 ఫిబ్రవరి 2025



# గ్రామంలో రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- రీసర్వే పైలట్ గ్రామాన్ని పరిశీలించిన ఆర్డిఓ**



**పత్తికొండ ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** త్వరలో ప్రారంభం కానున్న రీ సర్వే కార్యక్రమాల్లో గ్రామీణ ప్రాంతాల్లో రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ తెలిపారు. బుధవారం రీసర్వే పైలట్ గ్రామమైన జూటూరు పొలాలను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు.సర్వే నిర్వహిస్తున్నప్పుడు పొలాల రైతులు, యజమానులకు సమాచారం అందించాలని, రైతులు వారి పొలాల హద్దులను గుర్తించే విధంగా సర్వే నిర్వహించాలన్నారు.ఈ రీ సర్వేలో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐఓఎస్ దేవేంద్ర స్వామి, రీసర్వే డీటి తదితరులు పొలాల రికార్డులను పరిశీలించారు.

# జిల్లా ఫోక్సో కోర్ట్ స్పెషల్ పిపిగా సి.వి శ్రీనివాసులు(వాసు)



**కర్నూలు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** కర్నూలు జిల్లా కోర్టులో న్యాయవాదిగా ఉంటున్న చంద్రగిరి శ్రీనివాసులుకు జిల్లా ఫోక్సో కోర్ట్ స్పెషల్ పి.పి.గా నియమించినట్లు తెలిసింది. ఉమ్మడి కర్నూలు జిల్లా పోస్కో కోర్టు స్పెషల్ పి.పి.గా ఎంపికైన సందర్భంగా బుధవారం ఆయన అభిమానులు, మిత్రులు అభినందనలు తెలిపారు. ఇలాంటి మంచి సేవలు నిర్వహించి భవిష్యత్తులో మంచి పదవులు చేపట్టాలని కోరారు. ఐలు రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది కెంగారకుమార్ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# శివ దీక్షాదారుల భిక్షాటన



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** మహా పాశస్త్యం కలిగిన శివ భక్తుల భిక్షాటన బుధవారం ప్రొద్దుటూరులో ప్రారంభమైంది. మూడు రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం స్థానిక రామేశ్వరం ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నుంచి ఆరంభమై గాంధీరోడ్డు, జమ్మలమడుగు రోడ్డు, శివాలయం వీధి వరకూ సాగింది. దాదాపు 50 మందికి పైగా శివభక్తులు పాల్గొన్న ఈ భిక్షాటన అగస్త్యేశ్వరాలయం వద్ద ముగిసింది. శివభక్తులు మాట్లాడుతూ పరమేశ్వరుడు అప్పట్లో లోక కళ్యాణం కోసం బిక్షాటన నిర్వహించిన విషయాన్ని గుర్తు చేస్తూ అదే సాంప్రదాయాన్ని పాటిస్తున్నామని తెలిపారు. 23 ఏళ్లుగా ఈ క్రతువును జరుపుతున్నట్టు వివరించారు. శివదీక్ష 23 వ వార్షిక పురస్కరించుకొని ఈ భిక్షాటన నిర్వహించినట్టు తెలిపారు. భక్తుల ద్వారా వసూలైన డబ్బులను స్వామివారి అన్నదానం, హోమాలకు వినియోగిస్తామని వివరించారు. కే. శ్రీనివాసులు, శివ భక్తుల బృందం పాల్గొన్నారు.

# సచివాలయాల్లో సేవలను మరింత పెంచండి: డి.ఎల్. డి.వో

**పత్తికొండ ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవల్లో అన్ని రకాల సేవలు లబ్ధిదారులకు చేరేటట్లు డిజిటల్ అసిస్టెంట్లు కృషి చేయాలని డి ఎల్ డి ఓ అనురాధ, ఎంపీడీవో స్వర్ణలతరు తెలిపారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ నాలుగో సచివాలయంలో పత్తికొండ పరిధిలోని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ లో ఫోన్లో ద్వారా అందించే సేవలతో పాటు, సచివాలయాలకు వచ్చి సేవలు పొందే వారికి అవగాహనలు కల్పించాలన్నారు. వివరాలు నమోదులో ఎలాంటి తప్పిదాలు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ పాఠశాలలలో గ్యాస్ బిల్లులపై సమగ్ర విచారణ జరిపించాలి

**● ఏఐఎస్ఏ తుమ్మల లవకుమర్**



**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల యందు గ్యాస్ బిల్లుల అవకతవకలపై రాష్ట్రస్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలలో గ్యాస్ బిల్లులపై అనేక అవకతవకలు జరుగుతున్నాయని వారు తెలియజేశారు. డైట్ బిల్లులకి రాష్ట్ర ప్రభుత్వం ఒక విద్యార్థికి 1400 రూపాయల చొప్పున చెల్లిస్తూ ఉంటే బయట మార్కెట్లో ఉన్న డబ్బులకంటే అధికంగా ఒక సిలిండర్ కి 218 రూపాయలు రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ కి చెల్లించి గ్యాస్ కొనుగోలు చేయడం జరుగుతోందని అంటే ఒక విద్యార్థికి డైట్ బిల్లు ఒకనెల మొత్తానికి 1182 రూపాయలు ఏ విధంగా సరిపోతుందని వారు ప్రశ్నించారు. విద్యార్థినీ విద్యార్థుల పొట్ట గొట్టి అక్రమాస్తులు కూడబెట్టే తప్పుడు అధికారులపై రాష్ట్రస్థాయి అధికారులు వెంటనే స్పందించి కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపి ఇలా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్న తప్పుడు అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించి నీతి నిజాయితీగా విద్యార్థిని విద్యార్థుల సంరక్షణకు పాటుపడే అధికారులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అరవింద్ వెంకటరమణ,గణేష్ నాయక్,వేణు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఉన్నంతకాలం వైసీపీ అధికారంలోకి రాదు

**● చిట్వేలి మండలం జనసేన నాయకులు మాదాసు నరసింహ**



**చిట్వేలి ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ఉన్నంతకాలం వైసీపీ అధికారంలోకి రాదని మాదాసు నరసింహ అన్నారు. ప్రజారాజ్యం రూపాంతరం చెంది జనసేన అయిందంటూ మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై వ్యంగ్యంగా మాట్లాడిన వైసీపీ నేత అంబటి రాంబాబుపై అయన బుధవారం పార్టీ కార్యాలయంలో నిప్పులు చెరిగారు. 175 కి 175 సీట్లు వస్తాయాంటూ బీరాలు పోయిన వైసీపీని 11 సీట్లతో అదః పాతాళానికి తొక్కటంలో కీలకపాత్ర వహించిన పవన్ కళ్యాణ్ పేరు వింటేనే వైసీపీ నేతలకు కడుపుమండి పోతుందన్నారు. అసందర్భంగా జనసేనపై ఎవరు మాట్లాడినా సహించేది లేదన్నారు. రాజకీయాల్లో అంబటి పెద్ద భఫూన్ అంటూ వ్యాఖ్యానించారు. ప్రజలిచ్చిన అధికారాన్ని గంట , అరగంట అంటూ ఎంజాయ్ చేసిన నీచాతి నీచ నాయకుడు అంటూ మండిపడ్డారు. అవినీతితో అంట కాగటమే కాకుండా శవాలపై సైతం పేలాలు ఏరుకున్న ప్రజా కంఠకుడు అంబటి అంటూ ధ్వజమెత్తారు. ఊసరవెల్లి ముదిరి అంబటి అయిందంటూ ఏద్దేవా చేశారు. రాంబాబు చరిత్ర గురించి మాట్లాడాలి అంటే మాకే సిగ్గుగా ఉందన్నారు. మెగా ఫ్యామిలీపై విషం కక్కటం అంబటికి కొత్తేమీ కాదని, ఆనాడు రాజశేఖర్ మెప్పుకోసం ఈనాడు జగన్ ప్రాపకం కోసం అంబటి బానిసలా మారాడని విమర్శించారు. . చిరంజీవి పేరు చెబితే పులకరించని తెలుగువాని హృదయం ఉండదన్నారు. వైసీపీ నేతల పేర్లు చెవిన పడితేనే ప్రజలు చీత్కరించుకుంటున్నారన్నారు. మెగాఫ్యామిలీ గురించి మాట్లాడేటప్పుడు నాలుకను అదుపులో పెట్టుకోవాలని లేనిపక్షంలో పరిమాణాలు తీవ్రంగా ఉంటాయ్ అని మదాసు నరసింహ హెచ్చరించారు.

# కడప చెన్నై ప్రధాన రహదారికి మరమ్మత్తులు పూర్తి చేయించండి

**● కొత్త పనులుకు శ్రీకారం చుట్టండి**

**● వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్**

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** కడప చెన్నై ప్రధాన రహదారి కి గుంతలు పూడ్చి మరమ్మతులు చేయించాలని అలాగే రైల్వే కోడూరు పుల్లంపేట కోడూరు ఓబులవారిపల్లి పెనగలూరు తదితర జాతీయ రహదారులకు సంబంధించి నూతనంగా పనులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టాలని రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు అరవ శ్రీధర్ బుధవారం విజయవాడ లో ఎన్ హెచ్ ఐ ఆర్ ఓ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను రోడ్డు విస్తరణ పనులను గురించి పలు అభివృద్ధి పనులు చేపట్టాలని వినతిపత్రం అందజేసి రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలను పరిష్కారం మార్గాల చూపాలని కోరినట్లు వారు తెలిపారు అంతేకాకుండా ఇటీవల వర్షాకాలంలో రోడ్లు సరిలేక ప్రజానీకం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారన్నారు అదేవిధంగా గత ప్రభుత్వంలో నలుగురు ఎమ్మెల్యేలు ముగ్గురు ఎంపీలు ఉన్నప్పటికీ20 22 సంవత్సరములో ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసిన పనులు ఇంతవరకు బాధలు పెట్టలేదని ఆయన విమర్శించారు కనీసం ప్రయత్నం కూడా చేయకుండా కాలయాపన చేశారని కడప రేణిగుంట రోడ్డులో వాహనాల సంఖ్య పెరగడం వలన మూడు జిల్లాల పరిధిలోని ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు త్వరితగతిన ఎన్ హెచ్ ఐ ఆర్ఓ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు దీనివెంట రాజు గుంట సర్పంచ్ నరసింహులు కోటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కౌలు రైతులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలి

**● కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, బ్యాంకు రుణాలు ఇవ్వాలి**

**● సీపీఐ,కౌలు రైతుసంఘం నాయకుల డిమాండ్**



**పత్తికొండ,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తూ, బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులకు కోసం సమగ్ర సంక్షేమం చట్టం తీసుకురావాలని పత్తికొండ, దేవనకొండ సిపిఐ నాయకులు రాజా సాహేబ్,కరన్న, మండల కార్యదర్శి ఎమ్. నరసారావు, కౌలు రైతు సంఘం నాయకులు కోదండ, మహమ్మద్ లు డిమాండ్ చేశారు.సిపిఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పత్తికొండ,దేవనకొండ తహసీల్దార్ లు రమేష్, ఏ.ఎమ్.ప్రసాద్ రాజు లకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులకు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90%, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70% వ్యవసాయం కౌలు వ్యవసాయమే అనేది స్పష్టమవుతుందన్నారు. కౌలు రైతులకు బ్యాంకుల నుంచి ఎలాంటి రుణాలు కానీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు కూడా ఇవ్వడం లేదన్నారు. తక్షణమే కౌలు రైతులని ప్రభుత్వం గుర్తించి కౌలు రైతుల సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బ్యాంకులలో రుణాలు ఇచ్చి ప్రభుత్వము ద్వారా వచ్చే పథకాలు కూడా వర్తింప చేయాలని వారన్నారు. కౌలు గుర్తింపు కార్డు పొందలేని కౌలు రైతులకు కౌలు మిత్ర గ్రూపు ఏర్పాటు చేసి వడ్డీలేని పంట రుణాలు అందించాలన్నారు. భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేలు పెట్టుబడి సాయం అందించాలన్నారు. ఇటీవల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులు,కౌలు రైతులకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు బాబు,బాషా, రమేషు, లక్ష్మయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రవర్తన,క్రమశిక్షణ తప్పిన ఉద్యోగి సస్పెన్షన్

**కర్నూలు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** కర్నూలు అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ మాన్ గా పనిచేస్తు ప్రస్తుతం సిక్ లీవ్ లో ఉన్న ముదిగేడు రాజకుమార్ ను బుధవారం సస్పెండ్ చేసినట్లు జిల్లా అగ్నిమాపక అధికారి కారణం నుండి సమాచారం అందింది. జిల్లా అగ్నిమాపక కార్యాలయము నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను ఉద్దేశపూర్వకంగా దొంగిలించినందుకు గాను, మరియు సిక్ లీవ్ లో ఉండి అతనికి ఏమాత్రం సంబంధం లేకపోయినా పత్తికొండ ఇన్చార్జి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కు కాల్ చేసి మెన్ యొక్క డ్యూటీ వివరాలు బెదిరింపు పూర్వకంగా అడిగినందుకుగాను,మరియు జాగ్రత్తగా ఉండండి అని హెచ్చరించినందుకు గాను ,సిక్ లీవ్ లో ఉండి జిల్లా అగ్నిమాపక అధికారి కార్యాలయము లోని పరిసర ప్రాంతాల చుట్టూ పలుమార్లు అనుమానాస్పదంగా తిరగడం మరియు సాయంత్రం పూట ఆఫీసు కు వచ్చి అనుమానాస్పదంగా ఫోటోలు తీయడం వంటి దుష్ప్రవర్తన,క్రమశిక్షణ రాహిత్యము అనే ఆరోపణల పైన ముదిగేడు రాజ్ కుమార్ ఫైర్ మాన్ ను సస్పెండ్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇతని ప్రవర్తనపైన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశారు.

# విభిన్న సామర్థ్యం కలిగిన పిల్లల ఆరోగ్య వివరాలపై సర్వే

**● ఆసుపత్రిలో అలాంటి వారికి ఉచిత వైద్యం, మందులు**



**పత్తికొండ ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** విభిన్న సామర్థ్యం గల పిల్లల ఆరోగ్య వివరాలు వారి జాబితాను సేకరించే కార్యక్రమం వైద్యశాఖ అధికారులు సిబ్బంది మొదలుపెట్టారు. రెండవ రోజు బుధవారం ఇంటింటి సర్వే ను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ వారు, వైద్య సిబ్బంది పత్తికొండ పట్టణంలోని చాకలి వీధి, పాత స్టేట్ బ్యాంక్ వీధుల్లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆశ వర్కర్ ర్లు , ఎ.ఎన్.ఏం,లు, కమ్యూనిటి హెల్త్ సిబ్బందిచే విభిన్న సామర్థ్యం గల పిల్లలు, మరియు చిన్న వయస్సులోనే ఆరోగ్య లోపాలు గల పిల్లలను గుర్తించి వారికి బాలల సత్వర చికిత్స కేంద్రం ద్వారా చికిత్సలు చేయించడం జరుగుతుందని తెలిపారు.సిహెచ్ఓ ప్రసన్న లత, ప్యానెల్ లాయర్ సూరజన్ నబి, ఆశ వర్కర్ పార్వతి, న్యాయ శివాధికార సంస్థ క్లర్క్ రాఘవేంద్ర, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తాను సమావేశం సజావుగా సాగాలని, కావలసినవి నెమ్మదిగా అడగాలనే తెలిపా..: తహసీల్దార్ గంగయ్య



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** తాను సమావేశం సజావుగా సాగాలని, కావలసినవి నెమ్మదిగా అడగాలనే తెలిపానని తహసీల్దార్ గంగయ్య తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వేంపల్లి చాగలమర్రి జాతీయ రహదారికి విషయంలో భూములు కోల్పోతున్న భూ, స్థల యజమానులతో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఆర్డీవో సాయిశ్రీ, నేషనల్ హైవే డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ వెంకటపతి, తాను కొత్తపల్లి పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తాను సమావేశం సజావుగా సాగాలని, కావలసినవి నెమ్మదిగా అడగాలని అన్నమాటలు ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే మన్నించాలని వివరించారు. తన వ్యాఖ్యలు ఏ దురుద్దేశ్యంతోనో, ఎవరిలో కించ పరిచేలా మాట్లాడలేదని తెలిపారు. భూములు, స్థలాలు రహదారి కోసం ఇస్తున్న యజమానుల పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని స్పష్టం చేశారు. తన మాటలను తప్పుగా అర్థం చేసుకోరాదని కోరారు. తన మాటలు ఇబ్బంది కలిగించి వుంటే మన్నించాలని తెలిపారు.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మైనార్టీల అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళు

**● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**
**కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా**

**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మైనార్టీల సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు.బుధవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు పెద్ద పీట వేసే దిశగా ముందడుగు వేస్తున్నదని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా ఇమామ్ మోజోన్లకు మార్చి నుండి జీతాలు అదేవిధంగా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు మరియు రాష్ట్రంలో అవసరమైన అవసరమైన చోట ఈద్గాలకు భూములు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనార్టీల స్వయం ఉపాధి కొరకు సబ్సిడీ రుణాల కోసం 326 కోట్ల రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 49218 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతారు అని తెలిపారు దీనిలో 2024... 25



ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం 326 కోట్ల కేటాయించిందని దీనిలో 50% సబ్సిడీగా 152.50 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది అని తెలిపారు మిగిలిన 50% బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు అందించబడుతుందని తెలిపారు మరియు నైపుణ్య అభివృద్ధి.. ఉపాధి కోసం అదనంగా 21.07 కోట్లు ఖర్చు చేయనున్నారని ఈ కార్యక్రమం ద్వారా 49,218 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు అందులో 19790 మంది బ్యాంక్ అనుసంధానిత సబ్సిడీ రుణాల ద్వారా 29,428 మంది నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో ద్వారా లబ్ది పొందుతారని తెలిపారు చిన్న చిన్న వ్యాపారాలు దుకాణాలు కోళ్ల పెంపకం వంటి చిన్న తరహా వ్యాపారాలకు ఒక లక్ష రూపాయల రుణం వరకు పెద్ద వ్యాపారాలు ఫిట్నెస్ సెంటర్లు జనరిక్ మెడిసిన్ షాపులు కోసం రెండు లక్షల నుండి 8 లక్షల వరకు రుణం పొందవచ్చు అని తెలిపారు 25 వేల మందికి నైపుణ్య శిక్షణ అందులో 348 మంది మహిళలు ఉన్నారని వీరికి దర్జీ పని బ్యూటీ ఫ్యాషన్ డిజైన్ వంటి రంగాల్లో శిక్షణ ఇస్తారని తెలిపారు ముస్లింలపై చూపిస్తున్న శ్రద్ధ పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మైనార్టీ మంత్రివర్యులు ఎన్ ఎమ్ డి ఫారుక్ కి రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి రాయచోటి నియోజకవర్గం ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హబీబ్ రహమతుల్లా షరీఫ్ హైదర్ రోఫా రఫీ తదితరులు పాల్గొన్నారు

# మాఘ పౌర్ణమి సందర్భంగా విశేష హెూమాలు



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మాఘ పూర్ణిమ సందర్భంగా బుధవారం ప్రాతః కాలం నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు, ఉదయ ఆరు గంటలకు విశేషంగా గోపూజ, గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉప దేవత చండీ మహాహెూమాలు ఆలయ ఈవో కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు మరియు వేద పాఠశాల గురువు, శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

# దెబ్బతిన్న హైటెక్ క్రాసింగ్

**● జొన్న, విత్తన కంపెనీలు నష్టపరిహారం అందించాలని రైతుల మెర.**



**దువ్వూరు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** మండల పరిధిలో రైతులు దాదాపు రెండు వేల ఎకరాల పైగా క్రాసింగ్ జొన్న పంట సాగు చేశారు, క్రాసింగ్ జొన్న పంట వేసే సమయంలో క్వింటాళ్ల కు ఆరువేల రుపాయలు ఇస్తామని రైతులకు ఆర్గనైజర్లు ఆశ చూపి నష్టపోతే కంపెనీ తరఫున నష్టపరిహారం చెల్లిస్తామంటు మభ్యపెట్టి విత్తనాలు ఇచ్చి రైతులతో పంట వేయించారు, అయితే పంట వేసే సమయంలో కంపెనీల నుండి రైతులకు ఎటువంటి అగ్రిమెంట్లు తీసుకోలేదు, రైతులు డబ్బులు వస్తాయని ఆశపడి క్రాసింగ్ జొన్న పంటను సాగు చేశారు. మండల వ్యవసాయ శాఖ వారు గ్రామాలలో మీటింగ్ ఏర్పాటు చేసి పంట వేసె సమయంలో రైతులను అగ్రిమెంట్ తీసుకోండి అని సలహాలు ఇచ్చారు. రైతులను వ్యవసాయ శాఖ వారు హెచ్చరించినప్పటికీ అటు ఆర్గనైజర్లు కానీ ఇటు రైతులు గాని వారి మాటలు పేడచెవిన పెట్టారు, ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి వచ్చే జోన్నలు ఎకరాకు 4 క్వింటాళ్ల నుండి 5 క్వింటాళ్లు దిగుబడి వస్తూన్నాయి,దింతో దిక్కుతోచని స్థితిలో రైతులు లబోదిబోమంటున్నారు, హైబ్రిడ్ విత్తన కంపెనీలు వ్యవసాయ శాఖ వారికి తమ కంపెనీ విత్తనాలు ఎంతమంది రైతులు ఎన్ని ఎకరాలు సాగు చేశారు అనే సమాచారం వ్యవసాయ శాఖ అధికారులకు ఇప్పటికి ఇవ్వడం లేదు, అగ్రిమెంట్ లేక పోతే చర్యలు ఎలా తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, ఇలాంటి హైబ్రిడ్ కంపెనీల ఆగడాలను అరికట్టి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని మండ లంలో హైబ్రీడ్ జొన్న పంట సాగుచేసి నష్టపోయిన వారిని ఆదుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు

# ఏపీఎండీసీ స్కూల్ స్వీపర్ల తొలగింపు తగదు



**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** ఏపీఎండీసీ స్కూల్లో గత మూడు సంవత్సరాల పనిని నిర్లక్షణం గా తీసి కడుపు కొడుతున్న కూటమి ప్రభుత్వానికి గట్టి బుద్ది చెబుతామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పాత రాయచోటి సచివాలయం ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు ఏపీఎండీసీ పారిశుధ్య కార్మికుల కు మద్దతుగా పోరకలు గంపలు చేత బట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ రామాంజులు మాట్లాడుతూ ఏపీఎండీసీ యాజమాన్యం గత మూడు సంవత్సరాలనుండి పని చేస్తున్న మహిళపారిశుధ్య కార్మికులను అకారణంగా తొలగించారాని మూడు నెలలు జీతం ఇవ్వకుండా వేధించడం తగదన్నారు.కాంట్రాక్టర్ మహేష్ కు టెండర్ లేదని అటువంటి వారి ని కూటమి ప్రభుత్వం మద్దతుగాఉందని పిల్లలమల మూత్రాలు శుభ్రపరిచి కడుపు నింపుక%శీ%టున్న వారి కడుపు కొట్టడమే గాక పని కలిపించాలని గత 17 రోజలుగా శాంతియుత రిలే దీక్షల ను చేపడితే 20 లక్షల ఉద్యోగాలిస్తామని నేడు పోలీసుల చేత మహిళలు అని చూడకుండా అరెస్ట్ చేయించడం సిగ్గుచేటని కూటమి ప్రభుత్వ పతనం ఏపీఎండీసీ స్కూల్ స్వీపర్ల తొలగింపు నాంది కానున్నదని తెలిపారు. వారికి అండగా సీఐటీయూ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు.

# జాతీయ లోకాదాలత్‌లో కేసులు పరిష్కరించుకోండి



**కర్నూలు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కర్నూలు, ఉమ్మడి కర్నూల్ జిల్లా ప్రజలు ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో వచ్చే నెల మార్చి 8వ తేదీన (రెండవ శనివారము) నిర్వహించే జాతీయ లోక్ పదాలను పక్షిధారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. బుధవారం ఆయన సందర్భంగా మాట్లాడుతూ కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలోని అన్ని న్యాయ స్థానాల్లో పెండింగ్ లో ఉన్న రాజీ పడదగిన సివిల్, మోటార్ ఆక్సిడెంట్ కేసులు, క్రిమినల్ మరియు ప్రిలిటిగేషన్ కేసులు పరిష్కరించకోవాలని అన్నారు. ఈ అవకాశమును కక్షిదారులు ఉపయోగించుకోవాలని, తమ తమ కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలని కోరారు. ఇందులో భాగంగా కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కర్నూలు వారు అన్ని మండల న్యాయ సేవధికర సంస్థల సిబ్బం దితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీలైనన్ని పెండింగ్లో ఉన్న రాజీ కాబడిన కేసులను పరిష్కరించడంలో శ్రద్ద చూపించాలని కోరారు.

# పౌర్ణమి సందర్భంగా చల్లా రాజగోపాల్ అన్నప్రసాద కార్యక్రమం



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** టిడిపి బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని శ్రీశ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి, చిన్నమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం మాఘమాస పౌర్ణమి సందర్భంగా దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు దైవం ఈ కార్యక్రమం నిర్వహించే శక్తిని అందించినంత కాలం ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి శనివారం పట్టణంలోని మైదుకూరు రోడ్డు లోని అన్వర్ థియేటర్, కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించడం జరుగు తుందన్నారు. అలాగే పౌర్ణమి సందర్భం గా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో కూడా భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ప్రొద్దుటూరు పట్టణానికి ఎంతోమంది వివిధ పనుల నిమిత్తం విచ్చేస్తారని, వారిలో చాలా మంది పేద వారే వుంటారని, వారిని దృష్టిలో ఉంచుకొని తాను ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, బంగి శివప్రసాద్, సీతంపల్లి రమణ, చింతల రాఘవేంద్ర యాదవ్, టైలర్ ప్రసాద్, అన్వర్ భాష, సునీల్, నల్లం రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్ములమ్మ తిరునాళ్ళ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే



**పత్తికొండ ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** నంద్యాల జిల్లాలో వెలసిన జమ్ములమ్మ తిరునాళ్ళ సందర్భంగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి శాలువా, పూలమాలతో సత్కరించారు.

# చూపులేని వృద్ధులకు సూపునందించి ఉచిత కంటి ఆపరేషన్ చేస్తున్న ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్

**● ముక్క కుటుంబ సభ్యులపై ప్రశంసలు కురిపిస్తున్న జనం**

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఆపదలో ఉన్న వారికి ఆపద బాంధవీగా చూపు లేని వారికి ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా ఆపరేషన్లు చేయించి చూపునందించిన కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి ఆయన సతీమణి వరలక్ష్మి వారి కుటుంబీకులపై ప్రశంసలు వెలువ కురుస్తోంది జనం ఎక్కడ చూసినా వారిని ప్రశంసలతో ముంచితితో వారి వివిధ సేవా కార్యక్రమాలను స్వాగతిస్తూ వారికి అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు అదేవిధంగా తిరుపతి అరవింద ఆసుపత్రుల డాక్టర్లచే చికిత్సలు చేయించి కంటి అద్దాలు అందించి సొంత ఖర్చులతో రానుపోను రవాణా బస్సులు ద్వారా బాధితులను తిరుపతికి తరలించి చికిత్సలు చేయించి అనంతరం సురక్షితంగా వారి వారి గ్రామాలకు వారి ఇండ్లకు పంపించి అన్ని వసతులు కల్పించినందుకు వృద్ధులు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నారు అదేవిధంగా వరలక్ష్మి సాయి వికాస్ రెడ్డి సాయి విశాల్ రెడ్డి సిగమాల మల్లికార్జునరెడ్డి గిరీష్ కుమార్ రెడ్డి కోటమి నాయకులు దగ్గరుండి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆర్వ శ్రీధర్ పలువురు దగ్గరుండి పుల్లంపేట మెడికల్ క్యాంపులో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అందరికీ వైద్య పరీక్షలు చేయించి పంపించడం జరిగిందని పలువురు పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని మెడికల్ క్యాంపును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత అభినందనలు తెలుపుతున్నామని ముక్కా కుటుంబ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు అలాగే సంవత్సరం పాపకు కంటి చూపు ఇక వారం రోజుల్లో గడిచింది అంటే కంటి చూపు కోల్పోయేదని వైద్యులు చెప్పడంతో వరలక్ష్మి స్పందించి వెంటనే అరవింద ఆసుపత్రికి బస్సులో పంపించి వారికి ఆర్థిక సహాయం అందించి చిన్న పాపకు కంటిచూపు వచ్చేలా సహకరించినందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని నిరుపేదలైన చిన్న పాప తల్లిదండ్రులు అన్నారు ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేపడుతున్న ముక్క కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని వృద్ధులు పలువురు తెలుపుతున్నారు



# కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



**దేవనకొండ ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** దేవనకొండ మండలం కప్పట్రాళ్ల ఫారెస్ట్ లో వెలిసిన శ్రీశ్రీశ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్స వంలో రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన రథోత్సవంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆహ్వానం మేరకు పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ. శ్యాం కుమార్, కర్నూల్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి , రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వైకుంఠం శివప్రసాద్ , తుగ్గలి నాగేంద్ర రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప, రాజశేఖర్ గౌడ్, రాజుగోపాల్ గౌడ్, మల్లేపల్లి రంగుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటోలకు పిసి నెంబర్లు

**రామాపురం ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** రామాపురం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోలకు పిసి నెంబర్లను ఏర్పాటు చేసినట్లు లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి రామాపురం ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ పీసీ నెంబర్ల వలన ఆటోల ను సులభంగా గుర్తించుటకు వీలవుతుందని ఏదైనా నేరం జరిగినప్పుడు తొందరగా ఇన్ఫర్మేషన్ కనుక్కునేందుకు ఆటోలలో ప్రయాణికులు మర్చిపోయిన వస్తువులను సదరు నెంబర్ల ద్వారా త్వరగా గుర్తించుటకు ఈ పీసీ నెంబర్లను ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం నందు లక్కిరెడ్డిపల్లె సీఐ కొండారెడ్డి మరియు రామాపురం ఎస్ఐ సుధాకర్ రెడ్డి మరియు రామాపురం పోలీస్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు



# అవసరమైన ప్రతి పేదవాడికి ఎంఆర్ఐ మరియు సిటీ స్కాన్లు చెయ్యాలి

**• ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా**



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో అవసరమైన ప్రతి పేదవాడికి ఎంఆర్ఐ మరియు సిటీ స్కాన్లు చేయాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ బాషా తెలిపారు. బుధవారం స్థానిక ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని, అక్కడికి వచ్చిన రోగులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎంఆర్ఐ మరియు సిటీ స్కాన్ గదులను పరిశీలించి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎం ఆర్ ఐ మరియు సిటీ స్కాన్లపై ఆంక్షలు పెట్టడం సబబు కాదన్నారు. కేవలం ఆర్థో డా.ఈ స్కానింగులకు రెఫెర్ చేయాలనేది సబబు కాదన్నారు. సూపెరిండేంట్ కు స్కానిం గులకు రెఫెర్ చేసే అధికారం ఇవ్వాలని, అత్యవసరాల్లో ఏ డాక్టర్ అయినా రెఫెర్ చేసే అధికారం ఇవ్వాలని వివరించారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, పులివెందుల, కమలాపురం నుండి వైద్యం కోసం పేద ప్రజలు వస్తారని, గత వారం రోజుల నుండి ఈ స్కానింగుల మీద ఆంక్షలు పెట్టడంతో అనేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చాల మంది రోగులు గంటల తరబడి వేచిచూసి చివరికి స్కానింగులు జరగక వెనుతి రుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజల ఆసుపత్రి అని, అలాంటింది ప్రజలు వాడుకుంటే ప్రభత్వానికి వచ్చే నష్టం ఏంటని ప్రశ్నించారు. పేద ప్రజలకు ఇబ్బంది కలగకాకుండా యధావిధిగా స్కానింగులు నిర్వహించాలని హాస్పిటల్ సూపెరిండెంట్ ని డిమాండ్ చేశారు. ఈ సమస్య ఇలానే కొనసాగితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అమరావతి అలాగే హెల్త్ మినిస్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు.

# శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వార్షిక

**• బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి**

**• జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు**



**రాయచోటి ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ లో... ఈనెల 23 నుండి మార్చి 5 వరకు జరగబోయే శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై... జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన, జిల్లా దేవాదాయ శాఖ పోలీస్ అధికారులు రెవెన్యూ అగ్నిమాపక వైద్య ఆరోగ్యశాఖ విద్యుత్ శాఖ మున్సిపల్ కమిషనర్ ప్రజా రవాణా శాఖ రహదారులు మరియు భవనాల శాఖ ఎక్సైజ్ శాఖ విద్యాశాఖ తదితర అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాకు తలమానికమైన శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాలకు సుమారు రెండు లక్షల మంది భక్తులు రానున్న నేపథ్యంలో.... భక్తులకు ఉచిత దర్శనం, వసతి గదుల ఏర్పాటు, అన్నదానము,త్రాగునీటి కల్పన, తదితర అంశాలలో ఆలయ ఈవో, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలు సజావుగా జరగడానికి కీలకపాత్ర పోషించనున్న పోలీసు శాఖ వారు కట్టుదిట్టమైన క్యూలైన్లను ఏర్పాటు చేసి పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారిని ఆదేశించారు. పోలీస్ శాఖ, రహదారులు మరియు భవనాల శాఖ మరియు విద్యుత్ శాఖలు సమన్వయంతో రథోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల వేడుకల నిర్వహణలో ఎటువంటి అలసత్వం ఉండరాదని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, వీరభద్ర స్వామి ఆలయ ఈవో రమణారెడ్డి జిల్లా, మున్సిపల్ కమిషనర్ వాసు, రాయచోటి తాసిల్దార్ పుల్లారెడ్డి, విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణా శాఖ, రహదారులు మరియు భవనాల శాఖ, ఎక్సైజ్ శాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ: ఏ.ఓ సాయికుమార్



**బొమ్మనహాల్ ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** బొమ్మనహాల్ మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ, మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సొంత పొలం ఉన్న ప్రతి రైతు కూడ తప్పకుండా వారి,వివరాలు నమోదు చేయించుకుని,ప్రతి రైతుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేసే ప్రక్రియ ప్రారంభం కావడం జరిగిందని,మండల వ్యవసాయ శాఖ అధికారి సాయికుమార్ తెలిపారు.అదే విధంగా మండల ఏ.ఓ సాయికుమార్ మాట్లాడుతూ...రైతులందరూ స్థానిక రైతు సేవా కేంద్రంలోని,సిబ్బందిని సంప్రదించి 11 అంకెల యూనిక్ నెంబర్ కోసం తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.రైతులు నమోదు కొరకు పట్టాదారు,పాసుపుస్తకం, జిరాక్స్.లేదా వన్.బి,ఆధార్ కార్డు,జిరాక్స్ ఆధార్ కార్డు నెంబర్ కు లింకు ఉన్న ఫోన్ నెంబర్ తప్పని సరిగా రైతు సేవ కేంద్రం సిబ్బందికి ఇచ్చి నమోదు చేసుకోవాలని,నమోదు చేసిన 48 గంటల తర్వాత 11 అంకెలతో కూడిన యూనిక్ నెంబర్ మెసేజ్ ద్వారా రైతులకు వస్తుందని,ప్రజలకు ఆధార్ నెంబర్ ఎంత ముఖ్యమో రైతులకు కూడా ఈ రిజిస్ట్రేషన్ నెంబర్ అంతే ముఖ్యం,భవిష్యత్తులో రైతులుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందే పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ,పంటల బీమా,పంట నష్టం,మద్దతు ధరతో కొనుగోలు,ఎరువులు మరియు విత్తనాలపై రాయితీలు,ఇలాంటి అన్ని పథకాలకు ఈ నెంబర్ యొక్క ఆధారంగానే ఆ అందింపజేసేలా ప్రభుత్వం యోచిస్తోందని,ఈ యొక్క అవకాశాన్ని,మండల వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని,మండల వ్యవసాయ శాఖ అధికారి సాయికుమార్ తెలియజేశారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు

**• యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ జి.ఈదురు బాషా**



**చెన్నూరు, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** కడప జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం చెన్నూరు లోని ప్రభుత్వ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యాంటి – హ్యూమన్ ట్రాఫికింగ్ సి.ఐ జి.ఈదురు బాషా విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. చెన్నూరు సి.ఐ పురుషోత్తం రాజు మాట్లాడుతూ బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ సూచించారు.అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ – 100, రహదారి భద్రత, సోషల్ మీడియా సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళా పి.ఎస్ సి.ఐ కృష్ణారెడ్డి తెలియజేశారు.మహిళా పి.ఎస్ ఎస్.ఐ శ్రీనివాసులు, యాంటి – హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్.ఐ శాంతమ్మ, ఐ.సి.డి.ఎస్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్




**రాయచోటి ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ను కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ , జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తో కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా బుధవారం డిఐజి కోయ ప్రవీణ్ మాట్లాడుతూ నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసుల వివరాలు, స్టేషన్ రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిధిలోని నేరాల సంఖ్య, స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిస్థితిని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ను సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు.పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. కార్యాలయ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని .ఫిర్యాదు దారులతో గౌరవ మర్యాదలతో ప్రవర్తిస్తూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం చేయాలని పోలీసులకు తెలిపారు .ప్రతివారం మహిళా పోలీసులతో కలిసి పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాలలో మాదకద్రవ్యాలు, బాల్యవివాహాలు, మహిళలపై జరిగే నేరాలు, ఆన్ లైన్, సైబర్ మోసాలు, వైట్ కాలర్ నేరాలు తదితర విషయాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.అపార్ట్మెంట్ లు, షాపుల్లో సి.సి కెమెరాల ప్రాముఖ్యత వివరించి వాటిని అమర్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు .పోలీసు అధికారులు , మహిళా పోలీసులు బాగా పనిచేసి లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులు రాజీ, పరిష్కారం అయ్యే విధంగా చూడాలని సూచించారు.ట్రాఫిక్ , ఈ చలాన్ ల పెండెన్సీ ని తగ్గించే విధంగా చూడాలన్నారు. డీఐజీ వెంట జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఉన్నారు.జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) యం.వెంకటాద్రి రాయచోటి రూరల్ ఇన్స్పెక్టర్ ఎన్, వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పి.రాజా రమేష్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ తులసిరామ్, రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, నరసింహారెడ్డి, అబ్దుల్ జహీర్, శ్రీనివాస్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**• ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అన్నమయ్య జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మదనపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో భాగంగా... భూ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏలతో సమీక్షించారు. ఇందులో భాగంగా.. రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి సమస్యలపై సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని తాసిల్దార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పిజిఆర్ఎస్ లో 11వేల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఇప్పటివరకు 5వేల దరఖాస్తులను పరిష్కరించారు. మిగిలిన దరఖాస్తులను అత్యంత నాణ్యతతో వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా... ముఖ్యమంత్రి వర్యులు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల స్పందన కూడా తెలుసుకుంటున్నారు. అర్జీదారునికి నేరుగా ఫోన్ చేసి వీఆర్వోలు రెవిన్యూ సిబ్బంది మీ దగ్గరికి వస్తున్నారా, వస్తే క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నారా, ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నారా అని ప్రశ్నలు వేస్తున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో బాగా వెనకబడిన మండలాలలో మదనపల్లి కూడా ఒకటి. డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా.. మదనపల్లి మండలంలో సర్వే తో కలిపి మొత్తంగా 1361 దరఖాస్తులు వచ్చాయి. అయితే గత 60 రోజుల్లో కేవలం 285 దరఖాస్తులు 20శాతం మాత్రమే రెవిన్యూ సిబ్బంది పరిష్కరించారు. దరఖాస్తుల పరిష్కారంలో కొత్తపల్లి వీఆర్వో 80 శాతం, వేంపల్లి, పోతపోలు మంచి ప్రగతి సాధించారు. కోళ్ల బైలు, పొన్నుటి పాలెం, వెంకప్ప కోట, కోటవారిపల్లి, బికేపల్లి, మాలెపాడు వీఆర్వోలు వెనుకబడి ఉన్నారు. దాదాపు రెండు నెలల సమయం ఉన్నా కూడా అతి తక్కువ ప్రగతి సాధించారు. అలాగే బాగా పనిచేసిన వారిని లక్ష్యంలో వెనుకబడిన ప్రాంతాలకు పంపి అక్కడ కూడా ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, తాసిల్దార్ ధనుంజయులు, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమారెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కూకట్పల్లి ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ లో గల కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆఫీస్ వద్ద జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పుట్టినరోజు వేడుకల సంధర్భంగ కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ప్రేమ కుమార్ ని జన సైనికులు , వీర మహిళలు , మిత్రులు ,శ్రేయోభిలాషులు , వివిధ రాజకీయ పార్టీ నాయకులు , కాలనీవాసులు , వెల్ఫేర్ అసోసియేషన్ వారు , శాలువాలు , పూలమాలలు వేసి పూల బొకేలు ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రేమ కుమార్ తనను ఫోను ద్వారా ,ప్రత్యక్షంగా , పరోక్షకంగా , వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు

# బీసీ రుణాలకు ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవాలి: ఎంపీడీవో బి కిరణ్ మోహన్ రావు



**చెన్నూరు ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు):** జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ద్వారా మండలంలోని బీసీ, యు డబ్ల్యు ఎస్, ఈ బీసీ( కాపు ,బలిజ తెలగ ఒంటరి కులములకు చెందిన లబ్ధిదారులు, ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో బి కిరణ్ మోహన్ రావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బిసి అనుసంధానంతో కూడిన సబ్సిడీ సబ్సిడీ రుణాలకు సంబంధించి 12 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించడం అయినది, అయితే ఈ దరఖాస్తును పొడిగిస్తూ ఈనెల 15వ తేదీ వరకు సంబంధించిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనదని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు 15వ తేదీ లోపు ఏ పీ ఓ బి ఎం ఎం ఎస్ దరఖాస్తు చేసుకోవలసినదిగా ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# చెక్ పోస్ట్ శివాలయంలో వైభవంగా మాఘ పౌర్ణమి పూజలు



**రాయచోటి ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో గల శివనంది చెక్ పోస్ట్ సర్కిల్ లో వెలిసిన శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు నటరాజ స్వామి ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు.మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ వ్రతం కార్యక్రమానికి పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వ్రతం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.మాఘ పౌర్ణమి రోజున సత్యనారాయణ వ్రతం ఆచరించిన,వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న వారికి సకల శుభాలు జరుగుతాయన్నారు.

# సింహ వాహనంపై శ్రీ రంగనాధుడు



**పులివెందుల ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** పులివెందులలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు శ్రీదేవి, భూదేవి అమ్మవారితో కలిసి సినిమా వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ , శశిధర్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి ఉభేదారులకు అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుర ప్రజలు ,ప్రముఖులు భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. సింహ వాహనంపై కొలువైన శ్రీ రంగనాథుడు పులివెందుల పురవీధులలో సాయంత్రం ఊరేగారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొదలైన మినీ సమ్మక్క సారలమ్మ జాతర

- భక్తులకు సకల ఏర్పాట్లు చేయించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు
- వన దేవతలను దర్శించుకున్న పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్



**ఆత్మకూర్,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** భక్తిశ్రద్ధలతో కోరి కొలిచే భక్తులకు కొంగుబంగారమైన సమ్మక్క సారలమ్మ వనదేవతలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. బుధవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు వచ్చే భక్తులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సకల ఏర్పాట్లను చేయించారని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు.నేటి నుండి వారం రోజులపాటు జరిగే మినీ సమ్మక్క సారల జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఏర్పాట్లను చేయించారు. మొదటి రోజు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ భక్తులతో పాటు కలిసి వనదేవతలను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ, సౌడలమ్మ లకు విశేష పూజలను నిర్వహించారు. అనంతరం ఏర్పాట్లను పరిశీలించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత చరిత్రలో ఎప్పుడు లేని విధంగా మినీ మేడారం జాతరకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సకల ఏర్పాట్లు చేయించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారన్నారు. దీంతో భక్తులు పిల్లాపాపలతో ఆనందంగా వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారన్నారు.

## ప్రతి గిరిజన రైతుకు రైతు భరోసాను అందించాలి



**ఖానాపురం,ఫిబ్రవరి 12 (తెలుగు వెలుగు ):** గత ప్రభుత్వం పోడు పట్టాలు కలిగిన గిరిజన రైతులకు పెట్టుబడి సాయం అంధిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన రైతులను విస్మరించడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వం అందిస్తామని చెప్తున్న రైతు భరోసా తండాల్లోనే గిరిజన రైతులకు వర్తించవా. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని నాజీ తండా, మంగళవారి పేట, వేపచెట్టు తండా, భద్రుతండా, కొడితిమాట్ తండా, బోటిమీది తండా గ్రామాల్లో పోడు పట్టాలు కలిగిన ప్రతి గిరిజన రైతుకు రైతు భరోసా వెంటనే అందించాల్సిందే.నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించిన ఖానాపురం మండల గిరిజన రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలునాయక్ మాజీ సర్పంచులు బాధావత్ బాలకిషన్, భూక్య వెంకన్న గుగులోతు అశోక్ యూత్ నాయకుడు బానోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ. ఖానాపురం మండలంలో పోడు పట్టాలు కలిగిన గిరిజన రైతులకు ప్రభుత్వం వెంటనే రైతు భరోసా అందించాలి.నాడు గిరిజన పోడు రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదరిస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం రెండు ఎకరాలకు రైతుబంధు అని ప్రకటన ఇస్తే గిరిజన పోడు పట్టాలు కలిగిన రైతులకు ఒక్క గుంట భూమికి కూడా రైతు భరోసా రాకపోవడం బాధాకరమని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజన రైతులకు కూడ రైతు భరోసాను వానాకాలం ప్రభుత్వం ఎగ్గొట్టిందని అన్నారు. ప్రభుత్వం బేషరతుగా గిరిజన భూములకు హక్కు పత్రాలు కలిగిన ప్రతి రైతుకు రెండు సీజన్లకు వెంటనే రైతు భరోసాను విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బానోత్ బిక్షపతి, భానోత్ కీరు, భూక్య కిషన్, బోడ కిషన్జ్ ఆంగోత్ రమేష్, ఆంగోత్ వెంకన్న, లావుడ్య కోటి, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యశస్వి హాస్పటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు

- అందరికీ అందుబాటులో యశస్వి హాస్పిటల్ వైద్యం




**హన్మకొండ, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** హనుమకొండ భీమారం 53 వ డివిజన్, ప్రధాన రహదా రిలో నూతనంగా ఏర్పాటు చేసిన యశస్వి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్దన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్ లు పాల్గొనియశస్వి హాస్పటల్ ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, వివిధ లాబ్రిటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. అధునాతన పరికరాలతో అందరికి అందుబాటులో ఉండే వైద్య సౌకర్యాన్ని కలిపించడం అభినందనీయమని వారు కొనియాడారు.ఆసుపత్రి నిర్వాహకులు డా. జి. చైతన్య,డాక్టర్ పృథ్వి మాట్లాడుతూ.. ప్రధానంగా గైనిక్ సమస్యలతో బాధపడే వారికి గైనిక్ సర్జరీ,అనేస్తేసియా కాస్మొటిక్ గైనిక్ లాంటి వైద్య సదుపాయాలు కలిపించడం జరిగిందన్నారు. ల్యాప్రోస్కోప్ ద్వారా అపెండెక్స్,నరాల వాపులు తదితర వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు. తమ ఆసుపత్రి వైద్య సేవలను నగర ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంజీ సునీల్ కుమార్, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం







**రేగొండ, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** జయశంకర్ జిల్లా రేగొండ మండల కేంద్రంలోని SLN ఫంక్షనాల్లో ఈరోజు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో రేగొండ గోరి కొత్తపల్లి మండలాల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి. ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు . పాల్గొని మాట్లాడుతూ . హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. రైతులకు సన్న వడ్ల బోనస్ ఇవ్వాలి. మిర్చి రైతులకు క్వింటాల్కు 20 వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పి గద్దెనెక్కారు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు లేవు రేషన్ కార్డు లేవు స్థానిక ఎన్నికల కొరకు జనాలను మభ్యపెడుతున్నారన్నారు. ప్రజలకు వీరు చేసే పనులు అర్థమైందన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో రెండు మండలాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీల్ చైర్ అందజేసిన హెూప్ స్టెప్స్ ఫౌండేషన్

- టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ అందజేత
- హెూం స్టెప్ ఫౌండేషన్ చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్

**సీరోలు, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** మండలంలోని కొత్తూరు(సి) శివారు గుజిలీతండాకు చెందిన బాదావత్ ఉమ అనే దివ్యాంగ బాలికకు హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ ను అందజేసి తమ విశాల హృదయాన్ని చాటుకున్నారు. గుజిలీతండాకు చెందిన బాదావత్ ఉమ పుట్టుకతోనే దివ్యాంగురాలు, బాలిక తండ్రి చిన్నతనంలోనే మరణించడంతో తల్లి పద్మ పోషణలోనే పెరుగుతుంది. నడవలేని స్థితిలో నేలపైనే పాకుతూ తీవ్రమైన ఇబ్బందిని ఎదుర్కొంటుంది. బాలిక పరిస్థితిని గమనించిన కొత్తూరు(సి) గ్రామనివాసి, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ బాధ్యులు హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం గుజిలితండాకు వచ్చి టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ ను దివ్యాంగబాలికకు అందజేశారు.ఈ సందర్భంగా హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో 150మందికిపైగా దివ్యాంగులకు ఇప్పటివరకు వీల్ చైర్ లు అందజేసామన్నారు. గుజిలీతండాలో ఇటీవలే పునఃప్రారంభం అయిన గుజిలీతండా పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్ ను తమ సంస్థ తరుపున విరాళంగా అందజేస్తామన్నారు. ఈ..కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ సేవలను, చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్-కళ్యాణి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగవెల్లి శ్రీనివాస్, కళ్యాణి దంపతులతోపాటు, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, పడాల కృష్ణారెడ్డి, చిప్పరపల్లి వెంకన్న, ఆర్ఎంపీ వైద్యులు షేక్ యాకూబ్, జాటోత్ తులిస్యా, ఫౌండేషన్ సభ్యులు కుర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పటాన్ చెరువులో అనుమానాస్పదంగా యువకుడి మృతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలో అనుమానాస్పదంగా యువకుడు మృతి చెందిన విషయం పటాన్ చెరువు పోలీసులు తెలిపారు. పటాన్ చెరువు పోలీసుల వివరాల ప్రకారం సదరు చిట్కూల్ గ్రామానికి చెందిన ప్రసాద్ (26) అనే యువకుడు గత సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. సదరు యువకుని బంధువులు వెతకగా సమీపంలోని పెద్ద చెరువు గట్టు పైన స్కూటీ, చెప్పులు కనిపించాయి దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు గజ ఈతగాళ్ల సహాయంతో చెరువులో వెతకగా యువకుని మృత దేహం లభ్యమైందని తెలిపారు. మృతుడి తమ్ముడి ఫిర్యాదు మే రకుపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## షోకాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** త్వరలో జరగబోయే ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల విధి విధానాల, విధులపై ఈ నెల 9 నుండి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు గైర్హాజరైన 33 మంది సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం షోకాజ్ నోటీసులు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ షోకాజ్ నోటీసులపై రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జేఈఈ మెయిన్స్ -2025 ఫలితాలలో మోషన్ ప్రభంజనం



**హనుమకొండ, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ - 2025 (సెషన్ - 1) లో మంగళవారం వెలువడిన ఫలితాలలో మోషన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించి జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగరవేసినట్లు మోషన్ విద్యాసంస్థల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ఫలితాలలో గుడి వంశీప్రియ 97.56, గుండబోయిన అశ్విత 95.88, కొండపాక ప్రహర్షిత 92.53, ముడుతనపల్లి సహస్ర 92.34, భూర్ణ వర్షిత 91.52, సామంతులు శ్రీనిధి 90.02 పర్సెంటైల్ సాధించి మోషన్ కీర్తి ప్రతిష్టలు జాతీయస్థాయిలో నిలబెట్టడం జరిగిందని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా విద్యార్థులు తీర్చిదిద్దామని ఆశభావం వ్యక్తం చేశారు.

## నల్తూరు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలో బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, జిన్నారం మండలంలోని నల్తూరు గ్రామంలో జరిగిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 113వ డివిజన్ కార్పొరేటర్ ఆదర్శ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నాయకోటి రాజేష్, శివ, మనిక్ యాదవ్, భీమ్, గ్రామస్థులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వస్థలం చేరిన మృతదేహం



**జగిత్యాల,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుతారి పేటకు చెందిన ముక్తార్ మోహియోద్దీన్ (27) అనే యువకుడు బ్రతుకుతెరువు కోసం దుబాయ్ వెళ్లాడు. దుబాయిలో కంపెనీలో గత శుక్రవారం పనిచేస్తుండగా గుండె పోటుతో మృతి చెందాడు. మృతదేహం బుధవారం స్వ స్థలానికి చేరుకోగా కుటుంబ సభ్యులు అంత్య క్రియలు నిర్వహించారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 13 ఫిబ్రవరి 2025



# ప్రజా పాలనలో అటకెక్కిన ప్రజా ఆరోగ్యం...

- ప్రభుత్వ ఆరోగ్య కేంద్రమా లేక ఓపెన్ బారా?
- రోగం వస్తే ఏ మందు వాడతారో మరి...
- సర్వరోగ నివారిణిగా మందు, బీర్లే డాక్టర్ల ప్రెస్క్రిప్షనా..?
- దీనికి సమాధానం కచ్చితత్వంగా ఉంటుందా?? ఆ పెరుమాళ్ళకే ఎరుక...
- ఇక నుండి మందు బాబులకు అడ్డాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా వుంటాయా??
- ఇక్కడున్న పరిస్థితి అలాగే ఉంది మరి...






**బయ్యారం,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** ఇప్పుడున్న సమాజంలో దేవుడు ఉన్నాడా??లేడా?? అన్న దానికి అర్థం ఉందా? ఈ సందర్భంలో పెద్దలు అన్నమాట గుర్తుకొస్తుంది.వైద్యో నారాయణో హరిః. అంటే ప్రత్యక్షంగా వైద్యుడే దేవుడనేది అంగీకరించాలి. వైద్యుడు వైద్యం చేయాలి. అంటే వైద్యశాల ఉండాలి. అంటే దేవుడికి గుడి ఎలాంటిదో వైద్యుడికి వైద్యశాల అలాంటిది. ఒక గుడి లేదా మసీదును భక్తులు నిర్వాహకులు ఎంత శుభ్రంగా ఉంచాలో ఎలా చూసుకోవాలి అలాగే అంతే నిష్ట, నియమాలు,పరిశుభ్రత వైద్యశాలలు (ఆసుపత్రులు) ఉండి తీరాల్సిందే అనేది స్పష్టం. కానీ పరిస్థితుల ప్రభావము పెద్దలు అన్న కలి ప్రభావమో కానీ మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజక వర్గం బయ్యారం మండలంలో రెండో మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి (ఆయుష్మాన్ భారత్ అవార్డు) ఉన్న దావకాన పరిసరాలు దీనికి విభిన్నంగా, వ్యతిరేకంగా ఉన్నాయనేది స్పష్టంగా ఉంది.బయ్యారం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రులు మందు బాబులకు అడ్డాలుగా మారాయి,వైద్యం అటకెక్కినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.చీకటైతే చాలు మందు బాబులకు ఆసుపత్రి ఆవరణలో సిట్టింగ్ చేసే అడ్డాలుగా మారాయి. గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి సీసాలు, ఆసుపత్రి ఆవరణలో ఎక్కడ పడితే అక్కడే పడేస్తున్నారు. అక్కడికి వస్తున్న రోగులు మద్యం సీసాలు చూసి విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని చూస్తే కేంద్ర ప్రభుత్వం ఏమి చూసి ఆయుష్మాన్ భారత్ లో ఈ ఆరోగ్యం కేంద్రాన్ని ఎంపిక చేసిందో అర్థం కావటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్కడున్న పరిస్థితులు చూస్తే డాక్టర్లు రాసిన మందుల కంటే బార్లలో ఇచ్చిన మందులే సర్వరోగ నివారిణి అని డాక్టర్లే లేకపోతే ఆ వైద్యశాల నిర్వాహకులే డాక్టర్ రాస్తారు మందులు... మేము రాసేది ఏదైనా మీరు వాడేది వాడండి అన్న చందంగా ఉంది అని అక్కడున్న యదార్థ పరిస్థితులు తెలుపుతున్నాయి. స్థానికులు తెలిపిన సమాచారం,వివరాల ప్రకారం మండలంలోని గంధంపల్లి, కొత్తపేట పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు 12 గంటల వరకు పని చేయ వలసి ఉన్నా ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియడం లేదని స్పష్టమవుతుంది. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచక పోవడంతో రాత్రి సమయమైతే మందు బాబులు ఆసుపత్రి ఆవరణలో తిష్ట వేసి,మద్యం తాగుతు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై పిసిడబ్ల్యూ ప్రతినిధికి సమాచారం అందడంతో పర్యవేక్షణలో ప్రజలు, రోగులు చెప్పింది వాస్తవంగా ఉంది. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులకు చరవాణి ద్వారా వివరణ కోరగా స్పందించలేదు. ప్రజా పాలనలో ప్రజా ఆరోగ్యం, ఆసుపత్రుల నిర్వహణ, పర్యవేక్షణ శూన్యం అని ప్రజల ద్వారా స్పష్టమైనది. దీనికి బాధ్యులు ఎవరు? సంబంధం లేదని తప్పించుకుంటారా?? లేదా ప్రజాపాలన అంటే ఇదేనా అనేది అధికారులు లేక పాలకులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమాధానం కోసం వేచి చూడాల్సిందే...

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో చిన్నారులచే వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు



**జగిత్యాల, 12(తెలుగు వెలుగు ):** అర్బన్ మం అంభారి పేటలో కొండపైన స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి 25వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారులు వివిధ దేవి దేవతలైన వేషధారణలతో శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మ పద్మావతి అమ్మవారు రాజరాజేశ్వర స్వామిరూపంలో అంగరంగ వైభవంగా నృత్యాలతో ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి, చుట్టుపక్కల గ్రామస్తులు చేరుకొని స్వామివారినీ దర్శించుకున్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ దంపతులు



**జగిత్యాల,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** అర్బన్ మండలం అంబారిపేట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి 25 వ కళ్యాణ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, రాధిక దంపతులను. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లోనే జవాన్‌పై దాడి దుర్మార్గ చర్య

- దుండగులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్




**ఖమ్మం, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** నిర్విరామంగా దేశ భద్రత కోసం జీవితాలనే త్యాగం చేస్తూ, దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తున్న ఆర్మీ జవాన్ లను గౌరవించాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి ఒక్కరిపై ఉంది. అలాంటి జవాన్ లు కొద్ది రోజులు సెలవులపై కుటుంబ సభ్యులను కలవటానికి వచ్చినపుడు వారిని గౌరవించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉంది. ఆర్మీ జవాన్ తన శిక్షణ కాలంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా.. విపత్తులకైనా ఎదురీదుతూ.. ఎంతటి కష్టాన్నైనా భరిస్తూ తాను ప్రమాణం చేసిన ఉద్యోగ నిబంధనల ప్రకారం ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని నేర్చుకుంటారు. అలాంటి జవాన్లు ఎదురైతే అత్యంత గౌరవంగా చూడటంతో పాటు యువతకు ఆదర్శంగా చూపెట్టాలి. ఆర్మీ జవాన్లు వారు నేర్చుకున్న విధానాలను నిత్యం అమలులో ఉంచుతారు. పెట్రోల్ బంకులో జరుగుతున్న గొడవను ఆపడం కోసం వెళ్ళిన ఆర్మీ జవాన్ పై అక్రమకేసు పెట్టడం దారుణం. అదేవిధంగా ఆర్మీ జవాన్ మనోజ్ ను కులం పేరుతో దూషించి పోలీస్ స్టేషన్ లోనే గల్లా పట్టుకొని పిడిగుద్దులతో దాడి చేయడం దుర్మార్గ చర్య అని, దాడి చేసిన దుండగులు ఉమ్మినేని రమేష్, లగడపాటి సాయిలపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితుడైన బూదాల మనోజ్ ను కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి చిరంజీవి, దళిత సంఘాల జిల్లా నాయకులు కుక్కల రాములు, ఆరెంపుల రామనాధంలు కలసి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ... బోనకల్ మండల కేంద్రానికి చెందిన దళితుడైన బూదాల మనోజ్ ఆర్మీలో జవాన్ గా ఉద్యోగం చేస్తూ సెలవుపై తన ఇంటికి వచ్చి ఈ నెల 6న ఖమ్మం నుండి బోనకల్ కు వెళుతున్న క్రమంలో నాగులవంచ పెట్రోల్ బంక్ లో జరుగుతున్న గొడవను ఆపడం కోసం వెళ్లిన అతనిపై అక్రమంగా పెట్టిన కేసు విషయంలో మంగళవారం 11వ తేదిన చింతకాని పోలీస్ స్టేషన్ కి వెళ్లి స్థానిక ఎస్ఐ తో మాట్లాడుతుండగా బోనకల్ మండలం ఎల్.గోవిందాపురం గ్రామానికి చెందిన గతంలోనే హత్యానేరం కేసులో ఏ1 ముద్దాయిగా ఉన్న అగ్రకుల పెత్తందారుడైన ఉమ్మినేని రమేష్ తో పాటు అదే గ్రామానికి చెందిన లగడపాటి సాయి లు కలసి తన ముఖంపైన పిడిగుద్దులు గుద్ది గల్లా పట్టుకొని పోలీస్ స్టేషన్ నుండి బయటకు బలవంతంగా లాక్కొచ్చి మాదిగ నా కొడకా, తక్కువ కులం నా కొడకా అంటూ నానా బూతులు తిట్టుకుంటూ నా పైన దాడి చేశారని దళిత సంఘాల నాయకుల ముందు వాపోయాడని వారు తెలిపారు. జవాన్ పైనే పోలీస్ స్టేషన్ లోనే దాడి చేస్తే గ్రామీణ ప్రాంతాలలోనీ దళితుల పరిస్థితి ఎట్లా ఉంటుందో పోలీస్ ఉన్నతాధికారులు ఆలోచించాలని కోరారు. దళితుడైన ఆర్మీ జవాన్ మనోజ్ పై దాడి చేసిన దుండగులపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, లేనియెడల దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

## ఎన్నికల అవగాహన సదస్సు కార్యక్రమం: సీరోల్ ఎస్ఐ సి హెచ్.నగేష్



**కురవి, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** సీరోల్ ఎస్ఐ నగేష్ అధ్వర్యంలో కురవి మండలం కందికొండ గ్రామం లో గ్రామస్తులకు,యువతకి అన్ని పార్టీ నాయకులకు ఎన్నికల అవగాహన సదస్సు కార్యక్రమం పై వారికి తగు సూచనలు,సలహాల సందేశం ఇస్తూ రాబోయే గ్రామపంచాయితీ, ఎంపిటిసి,ఎన్నికల్లో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,పార్టీల పరంగా గొడవలు పడే వారిపై ఏటువంటి కేసులు పెడుతారో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటాయో చట్టాల గురించి సెక్షన్స్ గురించి అవగాహన కల్పించారు,అంతేకాకుండా విలేజ్ వాట్సాప్ గ్రూపులలో పార్టీల పరంగా గొడవలు ఉండకూడదని, ఉంటే కేసులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎలక్షన్ల సమయం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరుగుతున్నట్టు అనుమానం వచ్చిన వెంటనే తమకు కాల్ చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ వీరయ్య,శాంసన్ పోలీసు కానిస్టేబుల్స్ రాజా,నరేష్,వివిధ పార్టీల నాయకులూ,కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి

**నిజాంబాద్, ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** “మనువాద బ్రాహ్మణీయ ఆధిపత్యాన్ని ధిక్కరించి మనుషులంతా సమానమని మానవత్వాన్ని, వృత్తికి గౌరవాన్ని ఇచ్చిన సామాజిక ఉద్యమకారుడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి” మానవీయ విలువలు మార్కెట్లో సరుకుగా మారుతున్న నేడు ఆ మహనీయుని అవసరం ఎంతో ఉందని వక్తలు కొనియాడారు.జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో పంచ విశ్వ బ్రాహ్మణ సంఘం (కమ్మరి, వడ్రంగి, కంచరి, కాశీ, కంసాలి) ఆధ్వర్యంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సత్రం ఘనంగా నిర్వహించారు. బుధవారం పాలెం వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రణగంలో దైవభక్తితో ఉల్లాసంగా జరిగింది. సంఘం అధ్యక్షులు తొగిటి వినోద్ మాట్లాడుతూ తాము గత 24ఏండ్ల నుంచి ఉత్సవం జరుపుతున్నామని తెల్పారు. ఊరిలోని సబ్బండ వర్ణాల ప్రజలు వచ్చి ఆశీస్సులు పొందుతున్నరన్నారు. ఈ సందర్భంగా ముంబై నుంచి విచ్చేసిన ఉద్యమ జర్నలిస్ట్ మూలనివాసి మాలజీ మాట్లాడుతూ వీరబ్రహ్మం గారు సమాజంలో సకల జనుల శ్రేయస్సు కోరిన మహనీయులని, ఆయన గొప్ప రచయిత, ఆలోచనాపరుడు, దార్శనికుడు, ధనిక, పేదల మధ్య వైమస్యలు ఉండకూడదని, దేవుని దృష్టిలో అందరు సమానమే అని చెప్పిన గొప్ప సమతవాది అని కొనియాడారు. దైవికంగానే కాకుండా ఆయన ప్రతిపాదించిన సామాజిక కార్యాలను అనుసరించాలని మాలజీ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఇందులో సంఘం పదాదికారులు తోగిటి శ్రీనివాస్, మాసాల భూమేశ్వర్, మురళీ, గద్దె గంగాధర్, లోంకోజీ ప్రభాకర్, గద్దె శ్రీనివాస్, కిషన్, నారాయణ, ముత్యం, దేవన్న, టి.వెంకటరమణ, టీ. అరుణ్, శ్రీకాంత్ వీరికి తోడుగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లారి రాజారాం, అంబేద్కరైట్ నాయకులు ఉమేష్ మహారాజ్, జాంబావ చమార్, గొడ్కే రవీందర్, రామచందర్ నాయి, గన్నారపు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసిన యువ సారథి గూడూరి సురేష్

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి,ఫిబ్రవరి 12(తెలుగు వెలుగు ):** కరీంనగర్ జిల్లా: ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజవర్గ యువ సారథి గూడూరి సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక ఎన్నికలలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే కష్టపడే కార్యకర్తలకు అవకాశం కల్పించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని బిఆర్ఎస్ యువజన విభాగం నియోజవర్గ అధ్యక్షుడు గూడూరు సురేష్ కోరారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ ప్రజల తరఫున ప్రజలు గొంతుకగా ప్రజా సమస్యలను లేవనెత్తుతూ ముందుకు సాగాలని, బిఆర్ఎస్ పార్టీ ప్రజల్లో పుట్టిన పార్టీ అని, తప్పకుండా స్థానిక ఎన్నికలలో యువతకు అవకాశం కల్పిస్తామని ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నేతృత్వంలో నియోజవర్గములో మెజార్టీ స్థానాల్లో గెలుపు పొందాలని తెలియజేశారు.



## కులాల కుంపట్లో చలికాచుకుంటున్న

# రాజకీయ పార్టీలు !



ఏరోజుకు ఏది అవసరమో అది మాట్లాడడం..ఆయా వర్గాలను ఆకట్టుకునేలా చెప్పడం రాజకీయ పార్టీలకు షరా మామూలు అయ్యింది. దేశంలో బడుగు,బలహీన వర్గాలతో పాటు, నిమ్న వర్గాలను దువ్వడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా ఇప్పుడు ఎస్సీవర్గీకరణ, బిసి కులగణన వ్యవహారం నడుస్తోంది. ఈ రెండు వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు జెండాలెత్తుకున్నాయి. తామే వారికి రక్షణ కవచమని, వారి అభ్యున్నతే తమ రాజకీయం అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్ధరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది.బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తము మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వ మైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. ఇప్పటికీ తక్కువ కులాల్లో జాతి వివక్ష కొనసాగుతోంది. దీనిని తొలగించి వారిని సమాజాంలో అందరితో సమానంగా చేయడానికి ప్రయత్నాలు సాగడం లేదు. అంతెందుకు కులవ్యవస్థ నిర్మూలనకు ఎవ్వరూ పోరాడడం లేదు. కులాల పేరు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అలవాటు పడ్డ వీరు కలుఆలను సజీవంగా కొనసాగించేలా చేస్తున్నారు. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా..పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశం లోని బిసిలు, దళితులు గట్టిగా పోరాడలేక పోతున్నాయి. కాన్షీరామ్ బిఎస్‌పి స్థాపించి సంచలనం సృష్టించినా, అధికార యావలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. అంతెందుకు తెలంగాణలో దళిత ఉద్ధరణ అంటూ బయలుదేరి బిఎస్‌పిలో చేరిన ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార యావలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన ఆయన చివరకు అదేపార్టీ చంకనెక్కారు. అంటే ఏదో ఒక డబ్బున్న పార్టీలో చేరితే తప్ప మనుగడ లేదని ఆయన గుర్తించివుంటారు. నిజానికి బిసిలు సమగ్ర కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్‌సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు. తాజాగా ఎబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణమాదిగ కోరుతున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. తాజాగా ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు రావడంతో అన్నిరాజకీయ పార్టీలు బిసిలకు తామే ప్రతినిధులం అన్నట్లుగా బయలుదేరాయి. తొమ్మిదన్నరేళ్లు అన్ని వర్గాలను అణగదొక్కి, తెలంగాణ పేరు చెప్పి దోచకున్న బిఆర్ఎస్ నేతలుకూడా బిసిలపట్ల ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల కులగణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్‌సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మందకృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోవడానికి అన్ని పార్టీలకు ఉపయోగపడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదనడంలో సందేహం లేదు. తమ రాజకీయ నిచ్చెనను ఎక్కడానికి వీరు మెట్లుగా ఉపయోగపడతారు కాబట్టి వారి గురించి మాట్లాడుతున్నారు. వారి సమస్యలను అధ్యయనం చేసి, వారి ఆకాంక్షలను నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి ఏ రాజకీయపార్టీకి లేదనే చెప్పాలి. పైగా వారిని ఎదగకుండా చేసి, ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న రాజకీయ దురుద్దేశం కూడా ఆయా పార్టీ నేతలకుంది. దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. నిజానికి దేశం అభివృద్దిలో పయనించాలంటే పేద, ధనిక వర్గాలను గుర్తించి వారికి పథకాలు అందచేయాలి. దళిత,బిసి వర్గాలను గుర్తించి వారి ఆర్థిక స్థోమత ఆధారంగా పతకాలు రచించాలి. విద్య,ఉద్యోగ రంగాల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయంగా వారిని భాగస్వాముల ను చేయాలి. కులనిర్మూలన చేసి భారతజాతిని ఏకంచేయాలి. అలాచేసే ధైర్మం ఉందా అన్నది చెప్పాలి. కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ది పొందే రాజకీయ స్వార్థ పరుల పట్ల ఆయా కులాల వారు జాగ్రత్తగా ఉండడం ఎప్పటికీ అసరం.

# కేసులను తప్పుదోవ పట్టించే యత్నం

**• ఆరోపణలు, ఎదురుదాడలతో బిఆర్ఎస్ డ్రామా**

**హైదరాబాద్,** మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఇప్పుడు బిఆర్ఎస్ అన్ని వర్గాలకు ప్రాతనిధ్య పార్టీగా ప్రచారం చేసుకుంటోంది. రైతులపట్ల ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తోంది. వారి సమస్యలపై జిల్లాల వారీగా పోరాటాలు చేస్తోంది. ధర్నాలు చేస్తోంది. హాస్టళ్లలో పురుగుల అన్నం అని గగ్గోలు పెడుతోంది. బిసిలకు కాంగ్రెస్ ద్రోహంచేస్తోందని అంటోంది. జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని అంటోంది. గ్రామీణ వైద్యులకు అన్యాయం జరిగిపోయిందని వారి ధర్నలకు మద్దతు ప్రకటించింది. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో సకల సమస్యలన్నీ కాంగ్రెస్ వల్లనే పుట్టుకు వచ్చాయని ప్రచారం చేసి, ఆయా వర్గాలను దువ్వే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గతంలో ప్రజల్లోకిరాకుండా, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, తొమ్మదిన్నరేళ్లు నిరంకుశంగా పాలించిన బిఆర్ఎస్ ఇప్పుడు చిలకపలుకులతో బయలుదేరింది. ఓవైపు తమ హయాంలో జరిగిన అవినీతిపై ఓ వైపు విచారణ సాగుతోంది. వాటికి సమాధానం ఇవ్వడం లేదు. కానీ ఏడాది రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం తెలంగాణ ఆగమైందని వలపోస్తున్నారు. అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదుచేశారు. గతంలో ప్రధాని స్వయంగా కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎంలాగా మారిందని ప్రధాని స్వయంగా ఆరోపించారు. బిజెపి నేతలు కూడా ఆరోపించారు. వీటిని తిప్పికొట్టడం మినహా బిఆర్ఎస్ చేసిందేమీ లేదు. ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసింగ్ తదిరాల్లో అవినీతి గుప్పుమంది. అమృత్ పథకంలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రికి ఖట్టర్‌కు ఫిర్యాదు చేశారు. టెండర్లు రద్దు చేసి వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి భావమరిది సృజన్ రెడ్డికి ఈ టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని కుంభకోణాలు రాబోతున్నాయని టీజర్ కూడా ఇచ్చేశారు. సీరియల్ మాదిరి అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను జాతీయ స్థాయిలోనే ఎండగడతామని ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వస్తామని అన్నారు. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకనో బిఆర్ఎస్ దూరంగా ఉంది. ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఫార్ములా ఈ– కార్ రేస్ కేసులో కీలక మలుపు తిరుగుతుందని కీలక వ్యక్తులను విచారించేందుకు అవకాశం ఉందని అంటున్నారు. ఈ కేసులో కీలకంగా కేటీఆర్ పేరు వినిపిస్తోంది. అయనపై ఎసిబి విచారణ సాగుతోంది. మొత్తంగా అవినీతి కేసుల్లో బిఆర్ఎస్ నేతలు బయటపడతారా లేక విచారణతో కాలయాపన చేస్తారా అన్నది చూడాలి.



# అయోధ్య ప్రధాన పూజారి కన్నుమూత

**• ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మృతి చెందినట్లు ధృవీకరణ**

**అయోధ్య:** అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి, అయోధ్య ధామ్ ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మహారాజ్ బుధవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. 83 ఏళ్ల వయసున్న పూజారి.. ఫిబ్రవరి 3న బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి లక్నో సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చేరారు. తొమ్మిది రోజులుగా చికిత్స పొందుతున్న ... ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆచార్య సత్యేంద్ర దాస్ ఈ నెల ప్రారంభంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆయనను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి సంతాపం తెలిపారు. బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ రామమందిరానికి పూజారిగా ఉన్నారు. బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమయంలోనూ సత్యేంద్రదాస్ కీలక పాత్ర వహించారు. అయోధ్య రామాలయం ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ 20 ఏళ్ల వయస్సులోనే ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకున్నారు. సత్యేంద్ర దాస్ 34 సంవత్సరాలుగా శ్రీరామ జన్మభూమిలో ప్రధాన పూజారిగా పనిచే స్తున్నారు. ఆయన 1945 మే 20న ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ జిల్లాలో జన్మించారు. సత్యేంద్ర దాస్ తన గురువు అభిరామ్ దాస్ జీ ప్రభావంతో 1958లో అంటే 13 ఏళ్ల వయస్సులో సన్యాసం స్వీకరించారు. అప్పటి నుంచీ ఆయన తన ఇంటిని వదిలి ఆశ్రమంలో నివసించారు. నిర్వాణి అఖాడకు చెందిన దాస్, అయోధ్యలో అందుబాటులో ఉండే సాధువులలో ఒకరు. అయోధ్యతో పాటు, రామాలయంలో జరుగుతున్న పరిణామాలపై... దేశవ్యాప్తంగా అనేక మంది మీడియా వ్యక్తులకు అందుబాటులో ఉండే వారు. రామమందిర ఉద్యమం, ముందుకు సాగే మార్గంపై మీడియా అడిగిన అన్ని ప్రశ్నలకు దాస్ చాలా ఓపికగా సమాధానాలిచ్చేవారు. కూల్చివేత తర్వాత కూడా, దాస్ ప్రధాన పూజారిగా కొనసాగారు. రామ్ లల్లా విగ్రహానికి తాత్కాలికంగా ప్రతిష్ఠించినప్పుడు పూజలు చేశారు.

# మాఘ పౌర్ణమితో కుంభమేళాలో పుణ్యస్నానాలు



**• లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు**

**ప్రయాగరాజ్:** మాఘ పూర్ణిమ సందర్భంగా మహా కుంభమేళాకు లక్షలాది మంది భక్తులు పోటెత్తారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు తండోపతండాలుగా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి దాదాపు కోటిమంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఇంకా లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. పౌర్ణమి ప్రత్యేక మైన రోజు కావడంతో లక్షలాదిగా తరలివచ్చారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యూపీ ప్రభుత్వం అప్రమత్తం అయింది. కట్టుదిట్టమైన భద్రత కల్పించింది. ఇంకోవైపు యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ స్వయంగా పరిస్థితుల్ని సమీక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఇటీవల జరిగిన దుర్ఘటనలు తిరిగి జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎక్కడికక్కడే పోలీసులు మోహరింపజేశారు. ఇదిలా ఉంటే ప్రయాగ్‌రాజ్‌లో ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బాగున్నాయంటూ కితాబు ఇస్తున్నారు. మహా కుంభమేళా ఫిబ్రవరి 26 మహాశివరాత్రి వరకు కొనసాగనుంది.

# ఇంగ్లాండ్‌పై భారత్ సూపర్ విక్టరీ

- ఇంగ్లాండ్ ను వైట్ వాష్ చేసిన భారత జట్టు
- 142 పరుగుల తేడాతో విజయం
- 3-0 తేడాతో సిరీస్ కైవశం
- భారీ స్కోర్ నమోదు చేసిన భారత్
- తకంతో కదం తొక్కిన శుభ్?మన్ గిల్
- విరాట్, అయ్యర్ మెరుపు ఇన్నింగ్స్
- వన్డేల్లో కోహ్లి 73వ అర్ధ సెంచరీ పూర్తి




భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇండియా బ్యాటింగ్, బౌలింగ్ లో అదరగొట్టి 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఇంగ్లాండ్ జట్టును వైట్ వాష్ చేస్తూ సిరీస్‌ను 3-0 తేడాతో భారత జట్టు గెలుచుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో భారత్ బ్యాటింగ్ కు దిగింది. భారత్ అద్భుతమైన బ్యాటింగ్ తో 50 ఓవర్లలో ఇంగ్లాండ్ ముందు 357 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. భారీ టార్గెట్ లో బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ జట్టు 34.2 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. 357 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ను భారత బౌలర్లు చెడుగుడు ఆడుకున్నారు. ఆరంభం నుంచే ఇంగ్లాండ్ పై పట్టు సాధించి పరుగులు చేయకుండా అడ్డుకున్నారు. ఇంగ్లాండ్ కు మంచి ఆరంభం లభించింది. 11 ఓవర్లలో 2 వికెట్లకు 89 పరుగులు చేసింది. బెన్ డకెట్ దూకుడుగా ఆటను ప్రారంభించాడు కానీ, పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. అతను 22 బంతుల్లో 34 పరుగులు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఒక ఓవర్‌లో డకెట్ వరుసగా 4 ఫోర్లు కొట్టాడు. డకెట్ తన ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు కొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన బంతికి కెప్టెన్ రోహిత్ శర్మ అతన్ని క్యాచ్‌గా తీసుకున్నాడు. డకెట్ తర్వాత, ఫిలిప్ సాల్ట్ 21 బంతుల్లో 23 పరుగులు చేసి ఔటయ్యాడు. సాల్ట్ 4 ఫోర్లు కొట్టి అర్ష్‌దీప్ బౌలింగ్‌లో అక్షర్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. కుల్దీప్ యాదవ్ భారత్ కు మూడో వికెట్ అందించాడు. అతను టామ్ బాంటన్, జో రూట్ భాగస్వామ్యాన్ని కట్ చేశాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 46 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కుల్దీప్ బాంటన్ ను కేఎల్ రాహుల్ క్యాచ్ తో అందుకున్నాడు. బాంటన్ 41 బంతుల్లో 38 పరుగులు చేశాడు. ఆ తర్వాత లెజెండరీ బ్యాట్స్‌మన్ జో రూట్‌ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేశాడు. రూట్ 29 బంతుల్లో 24 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. 22 ఓవర్లలో 4 వికెట్లకు 139 పరుగులు చేసిన ఇంగ్లాండ్ ఆ తర్వాత కూడా భారత బౌలింగ్ ముందు నిలవలేకపోయింది. ఆ తర్వాత హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ లు రాణించడంతో ఇంగ్లాండ్ కష్టాలు మరింత పెరిగాయి. ఇంగ్లాండ్ స్కోరు 31 ఓవర్లలో 8 వికెట్లకు 179 పరుగులు చేసింది. మొత్తంగా బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా తలా 2 వికెట్లు తీసుకోవడంతో ఇంగ్లాండ్ జట్టు 214 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లాండ్ పై ఇండియా 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తో పాటు సిరీస్ మొత్తంగా పరుగుల వరద పారించిన భారత వైస్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. అనతకుముందు మూడో వన్డేలో ఇంగ్లాండ్ కు 357 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఇంగ్లాండ్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 112 పరుగులు) సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లి 52, శ్రేయాస్ అయ్యర్ 78, కేఎల్ రాహుల్ 40 పరుగులు చేసి జట్టు స్కోరును 350 దాటించారు. విరాట్ ఎట్టకేలకు తన హాఫ్ సెంచరీతో విమర్శలకు సమాధానం ఇచ్చాడు. వన్డేల్లో అతడికి ఇది 73వ అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ తర్వాత తాజా మ్యాచ్?లో కోహ్లి అద్భుతమైన టచ్‌లో కనిపించాడు. రెండో వికెట్‌కు గిల్‌తో కలిసి కీలకమైన 116 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 1 సిక్సు ఉంది. కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు విరాట్ వైట్?బాల్ ఫార్మాట్లో కమ్?బ్యాక్ ఇవ్వడం భారత్?కు శుభసూచికం. గత మ్యాచ్?లో కెప్టెన్ సెంచరీతో అలరించగా, తాజాగా విరాట్ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ సిరీస్?తో సీనియర్లిద్దరూ టచ్?లోకి రావడంతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్? సోషల్ మీడియాలో తమ ఆనందం షేర్ చేసుకుంటున్నారు. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా కోహ్లి ఇన్నింగ్స్‌ను ప్రశంసిస్తూ పోస్ట్ షేర్ చేసింది. 'కింగ్ ఈజ్ బ్యాక్' అనే హ్యాష్ ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఓపెనర్ రోహిత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు హాట్‌స్టార్ వ్యూవర్స్ సంఖ్య 80 లక్షలుగా ఉంది. కోహ్లి వచ్చిన తర్వాత అకస్మాత్తుగా 1.9 కోట్లకు చేరుకుందని ఓ ఫ్యాన్ పోస్ట్ చేశాడు. మరోవైపు, శ్రేయస్ అయ్యర్ కూడా నిలకడగా ఆడుతున్నాడు. నాలుగో స్థానంలో స్థిరంగా రాణిస్తూ జట్టులో చోటు పదిలం చేసుకుంటున్నాడు. ఈ సిరీస్?లో రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేసి తన ప్రతిభ చాటుకుంటున్నాడు. ఈ సిరీస్‌లో అయ్యర్ రెండో హాఫ్ సెంచరీ కొట్టాడు. మూడో వన్డేల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్‌లతో విరుచుకుపడ్డాడు. 64 బంతుల్లోనే 78 పరుగులు చేశాడు. 122 పరుగుల వద్ద విరాట్ ఔట్? అవ్వగానే అయ్యర్ క్రీజులోకి వచ్చాడు. ఎదుర్కొన్న తొలి బంతి నుంచే ఆధిపత్యం చూపించాడు. ఎడా పెడా బౌండరీలతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే 43 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత వేగంగా సెంచరీ దిశగా దూసుకెళ్లాడు. దురదృష్టవశాత్తూ 78 పరగులు వద్ద ఆదిల్? రషీద్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అయ్యర్, గిల్ 93 బంతుల్లో మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. కాగా, తొలి వన్డేలో 59 పరుగులు చేసిన అయ్యర్, రెండో మ్యాచ్?లో 44 రన్స్?తో రాణించాడు. 2023 వన్డే వరల్డ్?కప్ నుంచి నాలుగో స్థానంలో 53.40 యావరేజ్‌తో పరుగులు చేస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగో స్థానంలో అయ్యర్? 18 ఇన్నింగ్స్‌లలో 114.59 స్ట్రైక్ రేట్‌తో 801 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ 4 వికెట్లు పడగొట్టగా, మార్క్ వుడ్ 2 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. గస్ అట్కిన్సన్, సాకిబ్ మహమూద్, జో రూట్ తలా ఒక వికెట్ పడగొట్టారు. మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో ఉంది. ఇంగ్లాండ్ విజయానికి 357 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో టీం ఇండియా రెండు వికెట్లు కోల్పోయింది. ఇందులో అర్ష్‌దీప్ సింగ్ రనౌట్ కాగా, వాషింగ్టన్ సుందర్ మార్క్ వుడ్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. భారత జట్టులో 3 మార్పులు జరిగాయి. రవీంద్ర జడేజా, మహ్మద్ షమీలకు విశ్రాంతి ఇచ్చారు. వరుణ్ చక్రవర్తి గాయపడ్డాడు. కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవన్ లోకి తిరిగి వచ్చాడు. అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్‌లకు అవకాశం లభించింది. ఇంగ్లీష్ జట్టు ఒక మార్పు చేసింది. జేమీ ఓవర్టన్ స్థానంలో టామ్ బాంటన్ కు అవకాశం ఇచ్చారు. 2011 నుండి ఇంగ్లాండ్‌తో జరిగిన 3 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల సిరీస్‌లో భారతదేశం అన్ని మ్యాచ్‌లను గెలుచుకుంది. చివరిసారిగా 2011-12లో ఇండియా సొంత మైదానంలో జరిగిన 5 మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్‌ను 5-0 తేడాతో ఓడించింది. 1984 తర్వాత సొంతగడ్డపై ఇంగ్లాండ్‌తో జరిగిన ఒక్క వన్డే సిరీస్‌ను కూడా టీమ్ ఇండియా కోల్పోలేదు.

# ఆస్ట్రేలియాపై శ్రీలంక ఘన విజయం!

- సమష్టిగా రాణించిన శ్రీలంక
- 49 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు

ఆస్ట్రేలియాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన శ్రీలంక.. వన్డే సిరీస్‌లో మాత్రం శుభారంభం చేసింది. రెండు వన్డేల సిరీస్‌లో భాగంగా కొలంబో వేదికగా బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన శ్రీలంక 49 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46 ఓవర్లలో 214 పరుగులకు కుప్పకూలింది. చరిల్ అసంలక(126 బంతుల్లో 14 ఫోర్లు, 5 సిక్స్‌లతో 127) సెంచరీతో చెలరేగగా..దునిత్ వెల్లాలేగే(30) రాణించాడు. ఆసీస్ బౌలర్లలో సీన్ అబాట్ మూడు వికెట్లు తీయగా.. స్పెన్సర్ జాన్సన్, ఆరోన్ హార్డీ, నాథన్ ఎల్లిస్ రెండేసి వికెట్లు పడగొట్టారు. మాథ్యూ షార్ట్ ఓ వికెట్ తీసాడు. అనంతరం ఆస్ట్రేలియా 33.5 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది. మార్నస్ లబుషేన్(41), ఆరోన్ హార్డీ(32) టాప్ స్కోరర్లుగా నిలిచారు. శ్రీలంక బౌలర్లలో మహీష్ తీక్షణ(4/40) నాలుగు వికెట్లు తీయగా.. అసిత ఫెర్నాండో రెండు వికెట్లు, వానిందు హసరంగా, చరిత్ అసలంక తలో వికెట్ తీసారు.





# భారత్ గెలవాలంటే రోహిత్ రాణించాలి

- ఫామ్‌లో ఉంటేనే కెప్టెన్‌గా సరైన నిర్ణయాలు
- దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అభిప్రాయం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా విజేతగా నిలవాలంటే కెప్టెన్ రోహిత్ శర్మ రాణించడం కీలకమని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ ఫామ్‌లో ఉంటేనే కెప్టెన్‌గా ఎలాంటి ఒత్తిడి లేకుండా సరైన నిర్ణయాలు తీసుకుంటాడని చెప్పాడు. ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి తెరలేవనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో భారత్ తమ క్యాంపైన్ ను ప్రారంభించనుంది. ఈ మెగా టోర్నీకి ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లి ఫామ్‌లోకి వచ్చారు. ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో రోహిత్ శర్మ విధ్వంసకర శతకం సాధించగా.. మూడో వన్డేలో విరాట్ కోహ్లి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడంపై సంతోషం వ్యక్తం చేసిన సునీల్ గవాస్కర్.. అతను అత్యంత అరుదైన బ్యాటర్ అని ఓ జాతీయ దినపత్రికకు రాసిన కాలమ్‌లో పేర్కొన్నాడు. వన్డే ఫార్మాట్‌లో రోహిత్ శర్మ అత్యంత విధ్వంసకర ఓపెనింగ్ బ్యాటర్. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజేతగా నిలవాలంటే రోహిత్ ఫామ్‌లో ఉండటం అత్యంత కీలకం. ఈ ఫార్మాట్‌లో మూడు డబుల్ సెంచరీలు బాదిన మరో బ్యాటర్ లేడు. రోహిత్ శర్మనే ఈ అత్యంత అరుదైన రికార్డ్ అందుకున్నాడు. కెప్టెన్‌గా ఒత్తిడిలోనూ సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే అతను ఫామ్‌లో ఉండటం కీలకం. విరాట్ కోహ్లి బిగ్ మ్యాచ్ ప్లేయర్. దేశం తరఫున పరుగులు చేసి ఛాంపియన్స్ ట్రోఫీ అందించాలనే విషయం కంటే ఏది అతనికి ప్రేరణగా నిలవదు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ విజయానంతరం విరాట్ కోహ్లి గంగ్నమ్ డ్యాన్స్‌తో సెలెబ్రేట్ చేసుకున్నాడు. ఈ సారి అతను భారత విజయంలో భాగమైతే.. అతని నుంచి మేం మరో ప్రత్యేకమైన సెలెబ్రేషన్‌ను చూడవచ్చు.'అని గవాస్కర్ పేర్కొన్నాడు.

# శ్రేయాస్ అయ్యర్ అద్భుతమైన అర్ధ సెంచరీ



శ్రేయాస్ అయ్యర్ మరోసారి తన విమర్శకుల నోరు మూయించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించాడు. అయ్యర్ 64 బంతుల్లో 78 పరుగులు చేశాడు. అందులో అతను 2 సిక్సర్లు, 8 ఫోర్లతో అజేయంగా నిలిచాడు. ఈ బ్యాటింగ్ ప్రదర్శనతో, అయ్యర్ ఇప్పుడు రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్‌లను కూడా నిశ్శబ్దం చేశాడు. టీం ఇండియా యాజమాన్యం ఈ ఆటగాడిని మొదటి వన్డే నుంచే దూరంగా ఉంచాలని కోరుకోవడంతో మౌనంగా ఉన్నాడు. కానీ, విరాట్ కోహ్లి గాయంతో అయ్యర్‌కు ఆడే అవకాశం వచ్చింది. అతను మొదటి మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించాడు. ఆ తర్వాత అయ్యర్ మూడవ వన్డేలో కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అహ్మదాబాద్ వన్డేలో శ్రేయాస్ అయ్యర్ అర్ధ సెంచరీ సాధించి, వన్డే సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో 2వ స్థానంలో నిలిచాడు. ఈ ఆటగాడు 87.50 సగటుతో 175 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 122 కంటే ఎక్కువ. గొప్ప విషయం ఏమిటంటే, అయ్యర్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఈ స్ట్రైక్ రేట్‌ను కొనసాగించాడు. ఇది నిజంగా అద్భుతమైనది. 2019 ప్రపంచ కప్ తర్వాత భారతదేశం తరపున 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన అత్యుత్తమ ఆటగాడు శ్రేయాస్ అయ్యర్. ఇది మాత్రమే కాదు, ప్రపంచ రికార్డులలో 4వ స్థానంలో ఉన్న షాయ్ హోప్ మాత్రమే అతని కంటే మెరుగైన సగటును కలిగి ఉన్నాడు. 2019 ప్రపంచ కప్ నుంచి అయ్యర్ 4వ స్థానంలో 1550 పరుగులు సాధించాడు. సగటున 53.4 పరుగులు సాధించాడు. ఈమేరకు అతను 103.3 అత్యధిక స్ట్రైక్ రేట్ కలిగి ఉన్న ఆటగాడు. ఇంత గొప్ప ప్రదర్శన ఇచ్చినప్పటికీ, ఒక ప్రధాన కోచ్ లేదా కెప్టెన్ అయ్యర్ లాంటి ఆటగాడిని ప్లేయింగ్ ఎలెవెన్ నుంచి దూరంగా ఉంచాలని ఆలోచించడం.. మూర?త్వం అనాల్సిందే.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం






# నన్ను రాజకీయాల్లోకి లాగకండి

**• లైలా హీరో విష్వక్ సేన్ పోస్ట్**

'లైలా' ప్రీరిలీజ్ వేడుకలో నటుడు పృథ్వీ చేసిన రాజకీయ వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. దీనిపై విష్వక్ సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి ఇప్పటికే క్షమాపణలు చెప్పారు. అయినా 'లైలా'కు వ్యతిరేకంగా ఎక్స్ వేదికగా పోస్టులు మాత్రం ఆగడం లేదు. తాజాగా దీనిపై విష్వక్‌సేన్ మరోసారి స్పందించారు. తనను, తన సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దంటూ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా పాట పోస్టర్‌లను విష్వక్ సేన్ షేర్ చేశారు. 'నా సినిమాకు సంబంధించిన ప్రతి పోస్టర్.. నా సినిమాకు సంబంధించింది మాత్రమే. సినిమాల పోస్టర్స్, పోస్టులను షేర్ చేసే ప్రతిసారీ రెండుసార్లు ఆలోచించలేను. ఈ ఫొటోలో ఉంది సోనూ మోడల్.. ఫిబ్రవరి 14న మీ ముందుకు వస్తున్నాడు' అని అన్నారు. ఇక ఎక్స్‌లో ట్రెండ్ అవుతోన్న బాయ్‌కాట్ లైలా హ్యాష్‌ట్యాగ్ గురించి మాట్లాడుతూ.. ' నేను ప్రతిసారీ తగ్గను. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జరిగిన దానికి నిన్న మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పాను. అతిగా ఆలోచించొద్దు. ప్రశాంతంగా ఉండండి. మళ్లీ చెబుతున్నాను.. నేను నటుడిని మాత్రమే. నన్ను, నా సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దు' అని విష్వక్‌సేన్ చెప్పారు. విష్వక్‌సేన్ హీరోగా దర్శకుడు రామ్‌నారాయణ్ తెరకెక్కించిన చిత్రమే 'లైలా' ఆకాంక్ష శర్మ హీరోయిన్. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఇటీవల నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో.. తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ విశేషాలు చెబుతూ 150 మేకల్లో చివరకు 11 మిగిలాయని నటుడు పృథ్వీరాజ్ చెప్పడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ సినిమాని బాయ్‌కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ మొదలైంది. ఈ హ్యాష్‌ట్యాగ్‌తో ఇప్పటివరకూ లక్షా 50వేలకు పైగా పోస్టులు షేర్ అయ్యాయి.

# దబిడిదిబిడి పాట కొరియోగ్రఫీపై విమర్శలు

## ఇలా వస్తాయని ఊహించలేదంటున్న ఊర్వశి రౌతేలా

'డాకు మహారాజ్'లో అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ తో కలిసి నటించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఇందులో బాలయ్యతో కలిసి ఆమె 'దబిడి దిబిడి' పాటకు డ్యాన్స్ చేశారు. ఈ పాట విడుదలైన సమయంలో కొరియోగ్రఫీపై వచ్చిన కాంట్రవర్సీ గురించి తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ప్రేక్షకుల నుంచి ఈవిధమైన స్పందన తాను అస్సలు ఊహించలేదని అన్నారు. ఆ పాట, అందులోని స్టెప్పులను ప్రేక్షకులు ఆదరిస్తారనుకున్నానని ఆమె చెప్పారు. కానీ, ఈవిధంగా మాట్లాడతారని తాను అస్సలు అనుకోలేదని తెలిపారు. 'రిహార్సల్స్ అంతా ప్రశాంతంగా జరిగింది. అన్ని పాటలకు ఏవిధంగా కొరియోగ్రఫీ ఉంటుందో అదేవిధంగా ఈ పాటకూ చేశాం. శేఖర్ మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే నాలుగుసార్లు ఆయనతో కలిసి వర్క్ చేశాను. ఆయన స్టెప్పులు చెప్పినప్పుడు నాకు ఏమాత్రం విభిన్నంగా లేదా అభ్యంతరకరంగా అనిపించలేదు. సాధారణమైన స్టెప్పుల మాదిరిగానే భావించా. కానీ, పాట విడుదలయ్యాక సోషల్‌మీడియాలో వచ్చిన విమర్శలు చూసి షాకయ్యా. కొరియోగ్రఫీని ప్రేక్షకులు తప్పుపట్టడానికి కారణం ఏమిటో అంచనా వేయడానికి కూడా సమయం లేకపోయింది. అంతా సడెన్‌గా జరిగిపోయింది. రిహార్సల్స్ చేస్తున్నప్పుడు ఇలాంటి విమర్శలు వస్తాయని మేము అస్సలు ఊహించలేదు. రిహార్సల్స్ క్లిప్స్ విడుదల చేసినప్పుడు ఎలాంటి విమర్శలు రాలేదు' అని ఊర్వశీ రౌతేలా తెలిపారు. ఏదేమైనా సోషల్‌మీడియా వేదికగా కొంతమంది కావాలని చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని అన్నారు. వివరణాత్మక విమర్శలను తాను స్వాగతిస్తానని చెప్పారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఇది విడుదలైంది. ప్రజ్ఞా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ దేవోల్ కీలక పాత్రల్లో నటించారు. ఊర్వశీ రౌతేలా అతిథి పాత్ర పోషించారు. తమన్ స్వరాలు అందించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఇది నిర్మితమైంది. సుమారు రూ.100 కోట్లకు పైగా ఇది వసూలు చేసినట్లు అంచనా.






# మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఛాన్స్ లేదు: చిరంజీవి

ఇటీవల మెగాస్టార్ చిరంజీవి తరచూ రాజకీయ వేదికలపై కనిపిస్తున్నారు. ప్రధాని మోదీతో వీడియో కాన్ఫరెన్స్‌లో తదితర విషయాల్లో చిరంజీవి చురుగ్గా ఉండడంతో మళ్లీ ఆయన రాజకీయం వైపు అడుగేస్తారేమో అనుమానం వ్యక్తమవుతున్న తరుణంలో చిరంజీవి స్పందించారు. ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. అనుమానాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. జీవితాంతం కళామతల్లి సేవలోనే ఉంటానని చిరంజీవి స్పష్టం చేశారు. సినీరంగానికి సేవలు, ఇతర సేవా కార్యక్రమాల కోసమే రాజకీయ పెద్దలను కలుస్తున్నానని ఆయన చెప్పారు. అంతకు మించి ఏమీ లేదన్నారు. రాజకీయంగా తాను అనుకున్న లక్ష్యాలు, సేవలు నెరవేర్చేందుకు తమ్ముడు పవన్ కల్యాణ్ ఉన్నాడని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన 'బ్రహ్మ ఆనందం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరంజీవి అతిథిగా హాజరై ఈ వ్యాఖ్యలు చేశారు. 'జీవితాంతం రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాలకు అతి దగ్గరగా ఉంటా. 'పెద్ద పెద్ద వారిని కలుస్తున్నాడు. ఏంటీ? అటువైపు ఏమైనా వెళ్తాడా?' అని కొందరు సందేహపడుతున్నారు. అలాంటి డౌట్స్ పెట్టుకోవద్దు. కళామతల్లి సేవలోనే ఉంటాను' అని అన్నారు. బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ తాత మనవళ్లుగా నటించిన చిత్రం 'బ్రహ్మ ఆనందం' . ప్రియ వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# ఛావా ప్రీరిలీజ్ వేడుకల్లో రష్మిక




## అల్లు అర్జున్‌తో నా ఎనర్జీ సరిపోతుందని వ్యాఖ్య

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది రష్మిక. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలను చేస్తూ తీరిక లేకుండా గడుపుతోంది. విక్కీ కౌశల్ కీలక పాత్రలో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందిన హిస్టారికల్ ఎపిక్ యాక్షన్ ఫిల్మ్ 'ఛావా' రష్మిక కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆమెతో కలిసి నటించిన హీరోల గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'గొప్ప కథల్లో భాగమవడం నాకెంతో ఇష్టం. ఆ సినిమాను ప్రేక్షకులు చూసి, దాని గురించి మాట్లాడుతుంటే, మరింత సంతోషంగా ఉంటుంది. అలాంటి కథల్లోనే నటించాలనుకుంటా. నేను తెరపై కనిపించినంతసేపు ప్రేక్షకుల దృష్టి నాపై ఉండేలా చేయగలను. అదే సమయంలో ఆ సన్నివేశంలో ఎవరు నటిస్తున్నారన్న విషయాన్ని పట్టించుకోను' అని చెప్పుకొచ్చింది. తన సహ నటుల గురించి మాట్లాడుతూ వారిపై ప్రశంసలు కురిపించింది. విక్కీ కౌశల్, అల్లు అర్జున్, రణ్‌బీర్ కపూర్‌లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా అనిపించిందని తెలిపింది. 'ఇటీవల నేను చేసిన సినిమాల్లోని కో-స్టార్స్ అందరూ ఎంతో మంచి వ్యక్తులు. స్నేహభావంతో, ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా వ్యవహరిస్తారు. ముఖ్యంగా అల్లు అర్జున్ సర్‌తో నా ఎనర్జీ పర్‌ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతుంది. ఆయనతో నటించడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక రణ్‌బీర్‌కు నాకూ నాన్సెన్స్ నచ్చదు. కేవలం పాత్రల గురించి తప్ప ఇతర విషయాలేవీ మాట్లాడుకోం. అంతా ప్రొఫెషనల్‌గా ఉంటాం. చివరిగా విక్కీ కౌశల్ అద్భుతమైన వ్యక్తి. ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. వాళ్లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది' అంటూ తెలిపింది రష్మిక. మరోవైపు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్‌ఫ్రెండ్', సల్మాన్‌ఖాన్-మురుగదాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'సికిందర్', అలాగే ధనుష్-శేఖర్ కమ్ముల ఫిల్మ్ 'కుబేర' చిత్రాల్లో రష్మిక నటిస్తోంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656